నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
7 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ముగ్గురూ.. జాతిరత్నాలే?!



- ముగ్గురు వైకాపా నేతల పొలిటికల్ డిమాండ్ డ్రామా
- వైకాపాపై బీరాలు.. టిడిపితో వేడుకోలు
- సొంత బలం పేరిట రాజకీయంగా డిమాండ్ సృష్టి
- ఒకరు జిల్లాపై పట్టు కోసం పాట్లు
- మరో ఇద్దరు వైకాపా షరతులకు నో అంటూనే టిడిపితో టచ్
- ఉమ్మడి ప్రకాశంలోనే సీనియర్లుగా ఉన్న ఈ ముగ్గురు
- నేతల డిమాండ్ పాలిటిక్స్‌ను పసిగట్టిన తెదేపా నో ఎంట్రీ
- తమ పార్టీ వారినే బరిలో దించేలా అధిష్ఠానం నిర్ణయం
- నష్ట నివారణ వైపు వైకాపా అధిష్ఠానం
- ముగ్గురు నేతల స్థానాలలో కొత్త వ్యక్తుల కోసం వెతుకులాట

"ఎన్నికలొస్తున్నాయి.. టిక్కెటు కావాలంటే మోకరిల్లాలి.. కానీ కొత్త తీరుతో వెళితే అది అధిష్ఠానాలకు మేమే దిక్కు అనిపిస్తే.. నో కండిషన్స్.. నో పేమెంట్స్.. అందుకోసం పట్టుపట్టాలి.. తమకు బలం ఉందని చూపలి.. డిమాండ్ సృష్టించాలి.. ఇలా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బీరాలు చేస్తూ... తమపై చర్యలకు ఉపక్రమిస్తే... తెలుగుదేశం పార్టీకి వేడుకోలు చేసుకుంటూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ముగ్గురు రాజకీయ జాతిరత్నాలు చేస్తున్న రాజకీయ నాటకం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది."

3 లో...



అన్నా క్యాంటీన్ నిర్వహణ
# అభినందనీయం





12 లో...

- కనిగిరిలో రెండో రోజు పలు కార్యక్రమాల్లో మాజీ సీఎం చంద్రబాబు
- పేదల ఆకలి తీరుస్తున్న దాతల సహకారం మరువలేనిది
- 365 రోజులు పూర్తయిన సందర్భంగా పైలాన్ ఆవిష్కరణ
- పేదలకు భోజనం వడ్డించిన చంద్రబాబు, ఉగ్ర నరసింహారెడ్డి





6,7 లో...

# గరికపాటితో దర్శికి ముందస్తు సంక్రాంతి

- ఆట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శనలు
- పోటీలను ప్రారంభించిన దర్శి జనసేన నేత గరికపాటి వెంకట్, ఇన్‌ఛార్జి రమేష్‌బాబు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన జగన్‌రెడ్డి: వెంకట్
- రాబోయేది తెదేపా, జనసేన ప్రభుత్వమే: బోటుకు రమేష్‌బాబు

# సైకో పాలనకు స్వస్తి పలికాలి: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నాలుగన్నరేళ్ల వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికి, ఈ సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలిరావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అవినీతి అరాచక పాలనను తుదముట్టించడం మనందరి బాధ్యత 'రా కదలి రా..' ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సైకో జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశాడో ప్రజలకు వివరిస్తూ కులాల పేరుతో జగన్‌రెడ్డి ప్రజలకు విడగొట్టి మళ్లీ సీఎం కుర్చీ ఎక్కాలని



చూస్తున్నాడని మండిపడ్డారు. అక్కచెల్లెమ్మలకు మానప్రాణాలకు ఈ ప్రభుత్వంలో భద్రత లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు దగాపడ్డారన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని, దీన్ని సెట్ రైట్ చేయాలంటే బాబే సీఎం కావాలన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా... అంటూ ఇచ్చిన పిలుపుకు యావత్తు ఆంధ్రావని జేజేలు కొట్టిందని, ఇప్పుడు ఆ నినాదంతోనే దూసుకెళ్లేలా తెలుగుదేశం పార్టీ కార్యాచరణ రూపొందించిందన్నారు. ఈనెల 29 వరకు మొత్తం 22 పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ

మిగతా 3లో



## 'ఉగ్ర'రూపం చూపావు: చంద్రబాబు

ప్రజా 'ఉగ్ర'రూపం చూపావు.. శభాష్ ఉగ్రనరసింహారెడ్డి.. లక్ష అంటే అదే స్థాయిలో ప్రజలను రాష్ట్ర భవిష్యత్తు కోసం ముందుకు తెచ్చావు అంటూ.. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డిని అభినందించారు. ఉగ్ర లాంటి నాయకుడిని ప్రతి కార్యకర్త, నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి.. పార్టీ కోసం పరితపించి పని చేయాలి అని కితాబిచ్చారు.

## సకాలంలో వైద్య సేవలందించిన అంబులెన్స్ సిబ్బంది




కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని గోపాలకృష్ణ.ప్రభు అనే వ్యక్తి పోతుమర్రు శివాలయంలో పూజ ముగించుకుని కొల్లూరు అయ్యప్ప స్వామి గుడి దగ్గరకు రాగానే మోటార్ సైకిల్ అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోయాడు ఇది గమనించిన వాహన దారులు 108 కి ఫోన్ చేయగా సకాలంలో స్పందించిన సిబ్బంది త్వరితవేగాన క్షతగాత్రున్ని గమనించిన ఈఎంటి సుజాత పైలెట్ రవి కలిసి పక్కన వారి సహాయం తీసుకుని కాల్వలో పడి పోయిన అతనిని అంబులెన్స్ ఎక్కించి పరీక్షించగా ఎడమ మోకాలు విరిగినది ఇది గమనించిన ఈఎంటి సుజాత ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు.

## ఎస్.ఎస్.సి విద్యార్థినీ విద్యార్థులు విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్.ఎస్.సి విద్యార్థినీ విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అయ్యేందుకు గాను, పరీక్షా విధానమును దృష్టిలో పెట్టుకుని సులభతరంగా పాఠ్యాంశాలను అవగాహన చేసుకునేందుకు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ ను బాపట్ల శాసనస భ్యులు కోన రఘుపతి ఆదేశాల మేరకు ఖాజీపాలెం గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్న రాజు ఆధ్వర్యం లో విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హై స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుమ్మడి సీతయ్య , బాపట్ల జిల్లా కోశాధికారి దేవేంద్ర రాజు , ప్రధానోపాధ్యాయులు భూపతి రావు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు , తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ జగనన్న ప్రభుత్వంకు అండగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమానికి చిరునామాగా మారిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అందరూ అండగా నిలబడాలని మోర్ తోట గ్రామ సర్పంచ్ కారాని కృష్ణకుమారి శ్రీనివాసరావు అన్నారు శనివారం పెన్షన్ పెంపు కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు నూతన పెన్షన్ అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అవ్వతాతలు వారి అవసరాల కొరకు కుటుంబ సభ్యులకు భారం కాకూడదని కృత నిశ్చయంతో ఆలోచించి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పెన్షన్ దారుణి కి 3000 రూపాయలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తూ పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అ%శీ%దిస్తున్న జగనన్నకు రేపల్లె వైయస్సార్ పార్టీ అభ్యర్థికి రానున్న ఎన్నికలలో అండగా నిలబడి అఖండ మెజార్టీ తో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు.

# వేసవిలో త్రాగునీరు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగు నీరు విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. శనివారం రేపల్లె మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెనుమాల సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మోపి దేవి మాట్లాడుతూ తీర ప్రాంతంలో త్రాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జల జీవన్ మిషన్ క్రింద గ్రామాల్లో త్రాగు నీటి పైపులు మరమ్మతులు చేపట్టి త్రాగు నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామా ల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ కోతలు నివారించేందుకు అవసరమైన చర్యలు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చేపట్టాలని అవసరమైన చోట నూతనంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ పరంగా పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి సర్పంచుల సహకారంతో గ్రామ అభివృద్ధికి విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జాబ్ కార్డు ద్వారా వేగవంతం చేయాలని కూలీలకు వంద రోజుల పనిదినాలు కల్పించాలని సంబంధిత శాఖ ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలపై సర్పంచులు సమావేశం అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయా శాఖల అధికారులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామని సభ్యులకు హామీ ఇవ్వడంతో సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ఈ సమావేశంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ ఎంపీడీవో కె.శివ పార్వతి ఈఓపిఆర్డి మల్లికార్జునరావు మండల పరిషత్ ఉపా ధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మి కుమారి, పీతా సాంబశివ రావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫరీద్, ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ కార్యదర్శులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పంచాయతీరాజ్ ఏ.ఇ పై ఆగ్రహం**

పంచాయతీలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లును సకాలంలో రావడంలేదని సర్పంచులు సభ దృష్టికి తీసుకురాగానే ఎంపీ మోపిదేవి వెంటనే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ను ఎందుకు ఎమ్ బుక్ లు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు.ఏ.ఇ మాట్లాడుతూ ప్రతి పనికి ఎమ్ బుక్ లు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మోపిదేవి మాట్లాడుతూ చేసిన పనులకు అధికారులు వెంటనే ఎం బుక్కులు తయారు చేస్తే బిల్లులు కొంచెం ఆలస్యం అయినా వస్తాయని అధికారులు వారు చేయాల్సిన పని వారు చేయకపోవడం వలన ప్రజా ప్రతినిధులు ఇబ్బందులకు గురవుతారని చేసిన పనికి వెంటనే బిల్లులు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

# సంక్షేమమే ఊపిరిగా పరిపాలన సాగిస్తున్న జగనన్న



రేపల్లె, మేజర్‌న్యూస్: పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని దృఢ సంకల్పంతో నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అన్నకు అందరం రుణపడి ఉంటామని వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవి కిరణ్ అన్నారు శనివారం పేటేరు పంచాయతీలో పెన్షన్ పెంపుదల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా అవ్వ తాతల కష్టాలు గుర్తించిన జగనన్న వారు ఒకరి మీద ఆధారపడకుండా నెల మొత్తం వారికి సరిపోయే విధంగా పెన్షన్ అందించడం చాలా అవసరమును గుర్తించి ఇచ్చిన వాగ్దానం మేరకు 3000 రూపాయలు నేడు అందిస్తూ మాట తప్పని నాయకునిగా పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కిరణ్ అన్నారు. గతంలో పెన్షన్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదని నేడు అలాంటిదేమీ లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి వాలంటీర్లు వచ్చి దరఖాస్తులు నింపుకొని పెన్షన్ అందిస్తున్నారని ఇలాంటి పేదలకు ఉపయోగపడే పనులను చేపడుతున్న జగనన్నకు వైయస్సార్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రేపల్లె మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్, హై స్కూల్ చైర్మన్ మాచర్ల హేమ సుందర్ రావు,పంచాయితీ కార్యదర్శి దాసరి పుష్పకుమారి, సెక్రెటరీ యార్లగడ్డ దశరథ రామయ్య, పాలక మండలి సభ్యులు,సచివాలయ సిబ్బంది, వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగ సుధారాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు




భట్టిప్రోలు మేజర్ న్యూస్: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అద్దేపల్లి-భట్టిప్రోలు ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు శనివారం స్థానిక శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోమహిళా సంఘం అధ్యక్షురాలు తూనుగుంట్ల నాగ సుధారాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు,ఏక్ మినిట్ గేమ్స్,గ్రూప్ గేమ్స్ నిర్వహించారు. విజేతలకు మహిళా సంఘం గౌరవాధ్యక్షురాలు తూనుగుంట్ల లక్ష్మీపార్వతి తదితరులు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎండూరు సూర్యప్రభ,కోశాధికారి బొమ్మిశెట్టి శ్రీవాణి,మరో 116 మంది సభ్యులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ పెన్షన్ల పెంపు, నూతన పెన్షన్స్ పంపిణీ



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైయస్ఆర్ పెన్షన్ కానుక రూ.2750లు నుండి రూ.3వేలు జగనన్న ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్ధవీడు జడ్పిటీసి చెన్ను విజయ, ఎంపిపీ వెంకట్రావు, వైస్ ఎంపిపి శ్రీప్రియ సుబ్బారెడ్డి, మండల ఎంపీడీఓ మస్తాన్ వలి, ఎంఈఒ లక్ష్మీనాయక్, మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతురెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఏరువ క్రిష్ణారెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ జిలాని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్స్ ప్రజలు పాల్గొన్నారు. పెరిగిన పెన్షన్ నగదును పింఛన్ దారులకు అందజేసిన అర్ధవీడు జడ్పిటీసి చెన్ను విజయ, ఎంపిపి వెంకట్రావు అదే విధంగా ముఖ్యమంత్రి జగనన్న చిత్ర పటానికి ఆనందంతో లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకీ టీ షర్ట్‌లు, జడ్పిటీసి చెన్ను విజయ, దొనకొండ పంచాయతీలో స్వామిత్ర సర్వే ఇల్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేశారు.

## చంద్రబాబును కలిసిన పోకా నాయుడు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం టిఎన్అఎస్వి మాజీ జిల్లా కార్యదర్శి పోకా నాయుడు కలి శారు. రా కదలిరా ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి కార్యకర్తల లో జోష్ వచ్చే విధంగా అందరిని పలక ిరిస్తూ, పరిచయ కార్యక్రమం నిర్వహిం చారు. ఆ క్రమంలో పోకా నాయుడు చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారు.

## క్రీడల్లో ప్రతిభ చూపించండి




మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అడుదాం ఆంధ్రలో గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను చూపి, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి దోహదపడుతుందనీ కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. శనివారం సచివాలయంలో క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు.గెలుపు ఓటమి సహజమని, నిరుత్సాహ పడకుండా రాణించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది వేదమని, అంజనీదేవి, వార్డు సభ్యులు గాలం అనిత, గ్రామస్థులు పాల్గొన్నారు.



## శనగలో ఎండు తెగులు నివారణ చేపట్టాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: శనగలో ప్రధానంగా ఎండు తెగులు, వేరు కుళ్ళ తెగులు ఎక్కువగా ఆశించినందు వల్ల నష్టం వాటిల్లుతుందని, సకాలంలో తగిన చర్యలు చేపడితే నివారించవచ్చని, మండల వ్యవసాయ అధికారులు బి.ప్రసాద్ రావు అన్నారు. శనగలో ఎండు తెగులు ఆశించిన మొక్కలు ఒక్కసారిగా, కాడలతోపాటు ముడుచుకుపోయి చనిపోతాయని, వేరు, కాండాన్ని చీల్చి చూసినపుడు గోధుమ లేదా నలుపు రంగులో చార కన్పిస్తుంది. ఈ తెగులు కలుగుజేయు శిలీంద్రము విత్తనము, మట్టిద్వారా వ్యాపిస్తుంది. శనగపంట లేకున్నా పొలంలో ఈ శిలీంద్రము 6 సంవత్సరాలు బ్రతికి ఉండగలదు ఉన్నారు. అదేవిదంగా బెట్టు పరిస్థితిలో, ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు వేరు కుళ్ళు తెగులు ఎక్కువగా వస్తుంది, వేర్లు నల్లగా మారి పూర్తిగా కుళ్ళిపోతాయని, తల్లివేరు తేలికగా ఊడిపోతుందని ఏవీ తెలిపారు.

# ముగ్గురూ.. జాతిరత్నాలే?!



### ముగ్గురు వైకాపా నేతల పొలిటికల్ డిమాండ్ డ్రామా

### వైకాపాపై బీరాలు.. టిడిపితో వేడుకోలు

### సొంత బలం పేరిట రాజకీయంగా డిమాండ్ సృష్టి – ఒకరు జిల్లాపై పట్టు కోసం పాట్లు

### మరో ఇద్దరు వైకాపా షరతులకు నో అంటూనే టిడిపితో టచ్

### ఉమ్మడి ప్రకాశంలోనే సీనియర్లుగా ఉన్న ఈ ముగ్గురు

### నేతల డిమాండ్ పాలిటిక్స్‌ను పసిగట్టిన తెదేపా నో ఎంట్రీ

### తమ పార్టీ వారినే బరిలో దించేలా అధిష్టానం నిర్ణయం

### నష్ట నివారణ వైపు వైకాపా అధిష్టానం – ముగ్గురు నేతల స్థానాలలో కొత్త వ్యక్తుల కోసం వెతుకులాట

సూర్యప్రతినిధి, ఒంగోలు

2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, విపక్ష తెలుగుదేశం పార్టీ 12 నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించి బలమైన అభ్యర్థులను పోటీలో ఉంచేందుకు కసరత్తు చేస్తున్నాయి. అయితే ఇదే సమయంలో వైకాపాకు చెందిన ముగ్గురు సిట్టింగ్ నేతలు తమకు వారి పార్టీ అధిష్టానంతో ఉన్న అంతర్గత విభేదాలు, వారిపై ఉన్న అంసంతృప్తిని బహిరంగపరిచే సాహసం లేకపోవడంతో కొత్త రాజకీయ నాటకానికి తెరలేపారు. ఉమ్మడి ప్రకాశం రాజకీయాల్లో ఈ ముగ్గురు నేతలు తొలి నుంచి ఒకే జాతీయ పార్టీ నుంచి మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. 2019కు ముందు రాజకీయంగా అంత ప్రాధాన్యత లేకపోవడంతో తలోదారిలో వెళ్లారు. 2019 ఎన్నికల్లో మాత్రం మరలా వైకాపా నుండి పోటీచేసి గెలుపొందారు. అయితే వైకాపా అధిష్టానం తమకు స్వామి భక్తులుగా అభ్యర్థులు ఉండాలని భావిస్తుండగా ఈమూడు జాతిరత్నాలు ఆ మేరకు మెప్పించ లేకపోగా వైకాపా అధిష్టానాన్నే హెచ్చరించే పరిస్థితికి చేరుకున్నారు. ఈ ముగ్గురిలో ఇద్దరు ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రానికి సంబంధించిన వారు కాగా మరొకరు ఉమ్మడి ప్రకాశం నుంచి పక్క జిల్లాకు వెళ్లిన నేతగా ఉన్నారు. వీరిలో ఒకరు జిల్లా వ్యాప్తంగా పెత్తనం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఈయన రాజకీయాల్లో ఆరంగేట్రం చేసినప్పటి నుంచి క్రమేణా జిల్లా రాజకీయ పార్టీలో కీలకపాత్ర పోషిస్తూ వచ్చారు. ఒకానొక దశలో జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తే స్థాయికి వెళ్లారు. గత కొద్దిరోజుల నుంచి వైకాపా అధిష్టానం ఇతన్ని నియోజక వర్గానికే పరిమితం చేసింది. అయితే పూర్వ వైభవం కోసం ఆయన పరితపిస్తూ ఏడాదికి ఒకసారైనా వైకాపా అధిష్టానంపై తిరుగు బాటును ఎగుర వేసుకుంటూ వచ్చిన ప్రయోజనం కలగలేదు. చివరికి ఆయనకు ఎక్కడ టిక్కెట్ వస్తుందో అంతుపట్టని పరిస్థితుల్లో కొన్ని రోజులు ఒంగోలు మరికొన్ని రోజులు గిద్దలూరు అంటూ మరికొందరు టిడిపి, జనసేన కూటమితో వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు లీకులు ఇచ్చుకుంటూ వైకాపా అధిష్టానానికి ఇరకాటంలో పెట్టడం చర్చినీయాంశంగా మారింది. ఇదే సమయంలో వైకాపా అధిష్టానం షరతులకు నేనే వ్యతిరేకం, నేను డబ్బులు డిపాజిట్ చేయనంటూ ఇటీవల ప్రచారంలో నిలిచిన మరో నేత రాజకీయంగా కంటే వ్యాపారపరంగా సమస్యల్లో చిక్కుకున్నారు. ఇతను కూడా కుటుంబ వారసత్వంగా రాజకీయ ఆరంగేట్రం చేసి వైకాపా కండిషన్స్ పెడుతుంది కనుక తాను టిడిపి అని అతని మందీమార్బలానికి సంకేతాలిస్తూ తన రాజకీయ భవిష్యత్తుకు డిమాండ్ సృష్టించుకుంటున్నారు. ఇతనికి జిల్లాపై పెత్తనం కోసం చూస్తున్న నాయకుడు అండగా ఉండటం ఆయన పోటీ చేయకుంటే నేనూ పోటీ చేయనని చెప్పడం మీరు ఏదైనా తొందరపాటు నిర్ణయం తీసుకుంటే వైకాపా కాని టిడిపి మాకు ఉంది అనే స్థాయిలో వీరి రాజకీయ వ్యవహారశైలి ఉంది. మరో వైపు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి మరో జిల్లాలో కలిసిన ప్రాంతానికి చెందిన మూడో నేత కూడా వీరిబాటకు కొంత భిన్నంగా తన రాజకీయ పట్టుతో పాటు రాజకీయ భవిష్యత్తుకు డిమాండ్ పెంచుకునేందుకు వైకాపాపై అసంతృప్తి అనే లీకులు ఇస్తూ టిడిపితో సంబంధాలు కొనసాగిస్తున్నారు. వైకాపా అధిష్టానం పెట్టిన కండిషన్స్‌ను, అధిష్టానంతో ఉన్న విభేధాలను నేరుగా ఎదుర్కోలేక తన జోలికి వస్తే నాకు టిడిపి ఉందనే స్థాయిలో ప్రచారం మొదలు పెట్టారు. ఈ నేతకు చెందిన రాజకీయ శిష్యగణం ఇతర పార్టీలో ఉండటంతో ఆయనపై టిడిపి అధినాయకత్వం నుంచి ఎలాంటి విమర్శలు వెల్లువెత్తకుండా ఆ శిష్యగణం గురుభక్తిని చాటుకుంటుంది. వైకాపాకు ఆయనే దిక్కని ఆయన లేకుంటే అంతా శూన్యమే, టిడిపిలోకి ఆయన వస్తే విజయం తథ్యం అనే ప్రచారం మొదలైంది. దీంతో మార్పునకు శ్రీకారం చుట్టిన వైకాపాకు ముందుకు వెళ్లేందుకు అవకాశం లేని విధంగా, టిడిపిలో ఉన్న వారికి నిస్తేజం మిగిల్చేలా ఆయన రాజకీయ డిమాండ్‌ను క్రమేణా పెంచుకోవడంపై ఆసక్తికరమైన రాజకీయం కొనసాతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఈ ముగ్గురు నేతల రాజకీయ చదరంగం వైకాపా, టిడిపి అధిష్టానాలకు సైతం మైండ్ పోయేలా చేస్తుందని కొందరు భావించినా ఇరుపార్టీల అధిష్టానం ముగ్గురి వ్యవహారంలో ఒక అంచనాకు వచ్చాయి. ఇప్పటికే తెలుగు దేశం పార్టీ అధిష్టానం వీరిపై ఒక నిర్ణయానికి వచ్చి తమ పార్టీని నమ్ముకున్న వారితోనే ఎన్నికలకు సిద్ధమయ్యేలా చూస్తోంది. వైకాపా మాత్రం వీరి తీరుతో నష్టనివారణ చర్యలలో భాగంగా కొత్త నాయకులను దించేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. పూర్తిగా వైసిపి, టిడిపి అవకాశాలు చేజారిపోతే ఈ ముగ్గురు ఎన్నికల నాటికి కాంగ్రెస్ పంచన చేరే అవకాశాలు అధికంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సైకో పాలనకు స్వస్తి పలికాలి: ఎమ్మెల్యే ఏలూరి

మొదటి పేజీతరువాయి

సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు**

పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**మహాశక్తి:** 18 ఏళ్ల పైబడిన మహిళలకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు.

**తల్లికి వందనం:** చదువుకునే పిల్లలు అందరికి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు.

దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు.

ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

**యువగళం:** నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు.

**అన్నదాత:** రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20 వేలు

**ఇంటింటికీ నీరు:** ప్రతి ఇంటికి శుద్ధి తాగునీరు, ట్యాప్ కనెక్షన్

**పూర్ టు రిచ్:** పేదల ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి సంపన్నులను చేయడం

**బీసీ రక్షణ చట్టం:** వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయి. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీ రక్షణ చట్టం తెచ్చి అండగా నిలవడం. ఈ పథకాల ద్వారా ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.లక్షన్నర లబ్ది జరుగుతుంది. 5 ఏళ్లకు ఒక్కో కుటుంబానికి మొత్తం రూ. 6 లక్షల లబ్ధి.

**జయహో బీసీ...**

వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకే టీడీపీ 'జయహో బీసీ'తో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. బీసీలు బలహీనులు కాదు.. బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అన్నారు. లక్షల మందిని నాయకులుగా తయారు చేసిన పార్టీ తెలుగుదేశం అన్నారు. బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. వైసీపీ పాలనలో దాదాపు 52.5% ఉన్న బీసీలు, మైనారిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో 26 మందికి పైగా బీసీలు హత్యకు గురైయ్యారన్నారు. 650 మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 43 మందికి పైగా ముస్లిం మైనార్టీలపై దాడులు జరిగాయన్నారు. సంక్షేమ పథకాల కోసం ఏపీలో బీసీ సబ్ ప్లాన్ నుంచి దాదాపు రూ. 34,000 కోట్లు మళ్లించారన్నారు. నామినేటెడ్ పదవులు ఎక్కువ శాతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించారని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యత లేదన్నారు.

**పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం**

జగన్ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేశారాన్నరు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అని గాంధీజీ అన్నారని వాటిని బలోపేతం చేయడానికి తెలుగుదేశం పార్టీ మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించి స్వాహా చేసిన ఘనుడు ఈ సైకో రెడ్డి అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు లేవు, వేసిన వాటికి బిల్లులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. కీలకమైన పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు.

# 8 నుండి అమీన్ పీర్ స్వాముల గంధ మహోత్సవం




వేటపాలెం, మేజర్‌న్యూస్: సోమవారం సాయంత్రం 6గం.ల నుండి శ్రీదాదా అమీన్ పీర్ స్వాముల వారి "48వ గంధ మహోత్సవము" కార్యక్రమం ప్రారంభమవుతుంది. అదేరోజు రాత్రి 9గం.ల నుండి "బయాన్" సూఫీ తత్వ విశిష్టతను, సూఫీ గురువుల మహిమలను, వారి జీవిత చరిత్రను ప్రవచనాల రూపంలో ఉపన్యసించెదరు. అటు పిమ్మట రాత్రి 12గం.లకు శ్రీవారి గంధము, మెరవణి దర్గా నుండి బయలుదేరి ఫకీర్ల జల్సాలతో, బ్యాండు వాయిద్యములతో, రంగు రంగుల విద్యుద్దీపాల అలంకరణలతో, బాణాసంచాలతో అతి వైభవముగా జాండ్రపేట పుర వీధులలో నగరోత్సవము జరిగి మరుసటి రోజు తెల్లవారురఝామున దర్గాకు చేరును. అనంతరం కడప పెద్ద దర్గా పీఠాధిపతులు "శ్రీశ్రీశ్రీ హజరత్ ఖ్వాజా సయ్యద్ ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టివుల్ ఖాదరి సజ్జాద నషీన్" స్వాముల వారు గంధము చదివింపులు, ఈనెల 9 మంగళ వారం సాయంత్రం గం.7-00లకు "అఖండ దీపారాధన" కార్యక్రమము, తదనంతరం స్వాముల వారు భక్తులందరికీ ఆశీర్వాదములు, 10న బుధ వారం ఉదయం 8 గం.లకు "తెహలీల్ ఫాతెహా" కార్యక్రమము స్వాముల వారు జరిపెదరు. భక్తులందరూ ఈ కార్యక్రమాలన్నింటినీ తిలకించి, ఆధ్యాత్మిక విశిష్టతను పెంపొందించుట జరుగుతుందని తెలుపుచున్నాము. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు దర్గా తరపున మెడికల్ క్యాంపు నిర్వహించబడును. అదియే కాక భక్తులకు అన్నవితరణ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# అడగకుండానే ఆర్థిక సహకారం అందించిన సీఎం జగన్మోహనరెడ్డి



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి పేదవాడు ఆర్థికంగా తన కాళ్ళపై నిలబడాలన్నా, అర్హతగలవారు అడగకుండానే ఆర్థిక సహకారం పొందాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రుణం రాబోయే ఎన్నికల్లో తీర్చుకోవాలని ఎదురు చూస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్న మోపిదేవి మాట్లాడు తూ అర్హత కలిగిన లబ్దిదారులకు న్యాయం చేసేందుకు అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేస్తేనే సాధ్య పడుతుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు పొందే లబ్దిదారులు జగనన్నకే పట్టం కడతామంటూ ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు ప్రతి చోటా చెప్పటం కోకొల్లలుగా వున్నాయని గుర్తు చేసికొన్నారు. నూతన సంవత్సర సంద ర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి ఇచ్చిన మాటకు కట్టు బడి పెన్షన్ మూడు వేల రూపాయిలకు పెంపుదల చేసి పంపిణీ చేశారన్నారు. తెగులుగేశం, జనసేనలతోపాటు ఇతర పార్టీలవారు ఎన్ని రకాలుగా ఎన్ని కుయుక్తులు చేసినా జగన్మోహనరెడ్డి గెలుపును ఆపలేరని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామపం చాయితీల్లో నూతనంగా మంజూరైన 196 మందికి పెన్షన్ నగదు, మంజూరు పత్రాలను మోపిదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేపల్లె నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఈవూరు గణేష్, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, మండల తహశీల్దారు ఎం. ప్రమీల,ఎంపీడీఓ చక్రపాణిప్రసాద్, నగరం సర్పం చ్ ఇంకొల్లు రామకృష్ణ, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు, లబ్దిదారులుపాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్రలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దిగువమెట్ట గ్రామంలో జరిగిన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు అసెంబ్లీ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ భరత దేశం ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే విధంగా అనేక కేంద్ర ప్రభుత్వం పద కాలు ప్రారంభించడం జరిగింది అని వాటి వల్ల లబ్ధిదారులు, అర్హులై లబ్ధి పొందని వారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వినియోగించు తెలియజేశారు.

## పెంచిన పెన్షన్‌ను అందచేసిన ఎంపీపీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ పెన్షన్ కానుక ఇకపై ప్రతి నెల రూ.3వేలు ఇస్తున్న సందర్భంగా శనివారం తాళ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కీర్తీ ఆధ్వర్యంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన పెన్షన్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అవ్వ తాతలకు ఎంత చేసిన తక్కువే అని, గత ప్రభుత్వంలో పెన్షన్ కోసం పడి గపులు కాసే అవసరం లేకుండా అర్హుత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే విధంగా చేశారు ,గత ప్రభుత్వం లాగా జన్మభూమి కమిటి చెప్తే నే పెన్షన్ ఇచ్చేట్లు కాకుండా, అవ్వ తాతలకు వితంతువులకు ఎవరి ప్రోద్బలం, రాజకీయ ప్రమేయం లేకుండా చేస్తున్నారు. దేశంలోనే మొదట సారిగా రూ.3వేలు పెన్షన్ అనేది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయం అని చెప్పవచ్చు అని అన్నారు. సంక్షేమ సారధి అంటే జగన్మోహన్ రెడ్డి అని ఈ రోజు దేశం మొత్తం కొనియాడుతున్నారు.66 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌లో పెన్షన్ తీసుకుంటున్నారు అంటే వైఎస్ కుటుంబానికి మాత్రమే చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ మాధవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 12వ రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిర్వర్తిక సమ్మె గిద్దలూరు నగర పంచాయతీలో 12వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆఫీసు మంగళ ధర్నా చేస్తూ మాట్లాడుతున్న మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జి.నాగయ్య, ఎం. మురళి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా డివైఎఫ్ఐ నాయకులు జే.అల్లూరి స్వామి సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల చేస్తున్న నిర్వర్తిక సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు రోజమ్మ, బాలయ్య, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పడవ ప్రమాద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**మోపిదేవి కి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో నిజాంపట్నం హార్బర్ వద్ద కుటుంబ సభ్యులతో వేట ముగించుకుని వచ్చిన సరుకును అమ్ముకునేందుకు ఒడ్డుకు చేరుతున్న సమయంలో విధి వక్రీకరించి పడవ బోల్తా పడి కృష్ణా జిల్లాకు చెందిన మత్స్యకార కుటుంబంలో భార్య ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంగతి విదితమే ఆ బాధిత కుటుంబానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అండగా నిలబడి అప్పుడు ఆ నిరుపేద కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆనాడు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి నేడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి ఒక్కొక్కరికి మూడు లక్షల చొప్పున 9 లక్షల రూపాయలను సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించి బాధితులకు అందజేశారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇచ్చేవరకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మా కుటుంబం కొరకు ఎంతో ప్రయాసపడి మాకు సహాయం అందించారని మా జీవితాంతం మోపిదేవికి రుణపడి ఉంటామని బాధ్యతలు తెలిపారు.

## వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని బిజెపి వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని డి.ఈ.ఆఫీస్‌లో డి.ఈ వారికి వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు తాగునీరు అందించాలని కోరడం, వినతి పత్రం అందించడం జరిగినది. గిద్దలూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీశైలం వరద జలాలను మళ్లించడం ద్వారా ప్రకాశం జిల్లాలోని ప్రజలకు సాగునీరు తాగునీరు అందించే బృహత ర పథకమే వెలుగొండ ప్రాజెక్టు రెండు దశాబ్దాలు కావస్తున్న ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో అంటూ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరికి స్పష్టత లేదు మాట చెప్పాము చెపితే చేసి చూపిస్తాము అని మాట్లాడే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి నాలుగు పర్యాయాలు జిల్లా పర్యాటన ప్రాజెక్ట్ పర్యాటనలో చెప్పిన మాటలు గాలి మాటలయ్యాయి నేటి వరకు ప్రాజెక్టుకు మంజూరు చేసింది కేవలం 952 కోట్ల ప్రాజెక్టు అంచనా వ్యయం తిరిగి లెక్కిస్తే సుమారు 6 వేల కోట్లు దాటుతుంది. రెండో దశలో 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేలా నల్లమల్ల సాగర్ నుంచి కాలువలు ఇతర పనులతో పాటు మరో రెండు జలాశయాల నిర్మించాల పోయినప్పటికీ ఇందుకు రూ.1000 కోట్లు అవసరము. మూడో దశ పనులకు ఎంత కానన్నమరో రూ.3000 కోట్లు అవసరమవుతాయి. ఈ వెలుగొండ ప్రాజెక్టు వల్ల గిద్దలూరు నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు రైతులకు మరియు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. గిద్దలూరులో నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట మహాధర్నాలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా జిల్లా ఎస్సీ మోర్చా మట్టె మల్ల పుల్లయ్య అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, ఓబీసీ నాయకుడు చింతా బ్రహ్మం పాల్గొనడం జరిగినది.

## రామ మందిర ఉత్సవాలను రాజకీయాలకు అన్వయించుకోవడం తగదు



మార్కాపురం, మేజర్‌న్యూస్: అయోధ్యలో రామ మందిరానికి సంబంధించిన ప్రతిపాదిత ఉత్సవాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలు దేశానికి ఆందోళన కలిగించే విషయం. సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్న తీరు, వారికి పెద్ద ఎత్తున ప్రభుత్వ మన్ననలు అందజేస్తున్న తీరు దేశానికే కాదు, లౌకిక రాజ్యాంగానికి విరుద్ధమే కాదు, న్యాయమైన ఎన్నికల స్ఫూర్తికి కూడా విరుద్ధం. బాబ్రీ మస్జిదుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సంతృప్తి చెందక పోయిన ఒక వర్గం గౌరవించిన సంగతి మరవకూడదు. ఆలయాన్ని కూల్చివేసి బాబ్రీ మసీదును నిర్మించినట్లు ఆధారాలు లేవని, బాబ్రీ మసీదు తాళం పగలగొట్టి అందులో విగ్రహాలను ఉంచి, కూల్చివేయడం నేరపూరిత చర్యలేనని కోర్టు అంగీకరించింది. ఈ విషయాలను అంగీకరిస్తూ, న్యాయస్థానం కేవలం విశ్వాసం ఆధారంగా బాబ్రీ మస్జిద్ స్థలాన్ని ఆలయ నిర్మాణానికి స్థలం ఇచ్చారనే విషయం మరవకూడదు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని ఒక ధార్మిక కార్యక్రమంలా చూడాలే కాని రాజకీయాలు చేయాలని అనుకొవడం దేశ లౌకికత్వానికి నష్టదాయకం. ఈ వైఖరి న్యాయ వ్యవస్థపై, దేశంలోని న్యాయమైన మనస్తత్వం ఉన్న ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడానికి దారితీస్తుంది. ఈ పరిస్థితులలో దేశంలో శాంతి మరియు శాంతిభద్రతల పరిరక్షణకు సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలని యంపిజే దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది. ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్న, ఈ పరిస్థితులతో నిరుత్సాహ పడకుండా, సహనం కోల్పోకుండా ఉండాలి. ఈ అంశంపై మీడియాలో బాధ్యతారహిత ప్రకటనలు మరియు భావ వ్యక్తీకరణలు, సోషల్ మీడియాలో అనుచితమైన చర్చలు, ఉద్రేకపూరిత వీడియోలు లేదా కంటెంట్‌ను ఫార్వార్డ్ చేయడాన్ని ఖచ్చితంగా నివారించి, మతోన్మాదులు పరిస్థితిని దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే అని మూవ్మెంట్ ఫర్ పీస్, జస్టీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ తెలిపారు.

## నేడు 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికా ర్జునరావు ఉన్నత పాఠశాలపదవ తరగతి పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరగనున్నదని కన్వీనర్ పసుపులేటి శివరామ ప్రసాద్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976-1977 వ సంవత్సరం,పదవ తరగతి విద్యార్థుల ద్వితీయ వార్షికోత్సవం ఉదయం 9 గంటల నుండి ప్రారం భమవుతుందని ఆయన తెలిపారు. చిన్ననాటి మిత్రులు కలుసుకుని, అనంతరం, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరిస్తామని శివరాం ప్రసాద్ తెలిపారు.ఆ విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరూ సకాలంలో విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలు స్వాధీనం




టంగుటూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో టంగుటూరు ఎస్సై ఖాదర్ బాషా, సింగరాయకొండ ఎస్సై శ్రీరామ్, ఎస్ఇబి అధికారులు వారి సిబ్బందితో శనివారం ఉదయం ఆరు గంటల సమయంలో టంగుటూరు సమీపంలో టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ జరిగింది. ఈ క్రమంలో బెంగళూరు నుండి రేపల్లెకి వెళుతున్న ఆరంజ్ ట్రావెల్ బస్సులో బాపట్ల జిల్లా, బాపట్ల మండలం, చెరువుజమ్ములపాలెం గ్రామానికి చెందిన పులి సురేంద్ర బ్యాగ్‌ను తనిఖీ చేయగా ఆ బ్యాగ్‌లో అనుమతి లేకుండా 15 మద్యం సీసాలు అక్రమం గా రవాణా చేస్తుండటంతో పులి సురేం ద్రను అదుపులో తీసుకుని అతను వద్దనున్న 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పులి సురేంద్రపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజర పరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

# కారుణ్య ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి

**మీడియాతో దళిత నేత నీలం నాగేంద్రం డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండు నెలలుగా పెండింగులో ఉన్న సుమారు 30 ఉద్యోగాలకు ఉద్యోగ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ని డిమాండ్ చేశారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో నీలం నాగేంద్రరావు మాట్లాడారు. చనిపోయిన ఉద్యోగస్తుల వారసులకు ఇవ్వవలసిన కారుణ్య నియామకాలను కలెక్టరేట్లో చాలా కాలంగా క్లియర్ కావడం లేదని అన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది మరణించిన వారి వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వవలసి ఉండగా ఆ ఫైల్ కూడా మోక్షానికి నోచుకోక కలెక్టరేట్లోనే ఉందన్నారు. ఒంగోలుకు చెందిన బండి చెంచురత్నం ఎస్సీ, ఎస్టీ హత్య కేసులో బాధితుడు అయిన బండి సుధీర్‌కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసి ఉంది. 2022వ సంవత్సరం ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రామ్ నగర్‌లో జరిగిన ఈ హత్య కేసులో సంవత్సరం దాటిన కూడా కలెక్టరేట్లో కాలయాపన తప్పితే కలెక్టర్ నుంచి ఉద్యోగం ఆర్డర్ రాలేదని అన్నారు. అలాగే చీమకుర్తిలో జరిగిన దేవరకొండ రత్తమ్మ ఎస్టి కులస్తురాలి హత్య కేసులో కుమార్తె పాలపర్తి దుర్గకు కూడా ఉద్యోగం ఇవ్వవలసి ఉందని అన్నారు. ఒంగోలులో 2021 డిసెంబర్లో జరిగిన కోడూరి శాంతి అనే మాదిగ మహిళ హత్య కేసులో వారసులు ఎవరనే మనువాద కొర్రీలతో ఆర్డిఓ ఎంఆర్‌ఓలు ఎంక్వైరీల పేరుతో రెండు సంవత్సరములు సాగదీసి ఈ కేసులో కూడా ఉద్యోగం ఫైలు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు కొరకు కలెక్టరేట్లో ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాల వారసులకు వీలైనంత త్వరగా ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. కారుణ్య నియామకాల వారసులు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగాల బాధితులు కలెక్టరేట్ చుట్టూ తిరుగుతు న్నారన్నారు. అలాగే కొత్తగా సచివాలయంలో పనిచేసే ఉద్యోగస్తులు మరణించిన వారి వారసులకు కూడా సచివాలయాలలోనే ఉద్యోగాలు ఇవ్వాలంటూ జగన్ ప్రభుత్వం జీవో జారీ చేసిందని అన్నారు. రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు.

# అంగన్వాడి సమ్మెపై ఎస్మా ప్రయోగం అప్రజాస్వామికం

**ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ధ్వజం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంగన్వాడీల సమ్మెపై ఎస్మాను ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో.నెం-2 జారీ చేయడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది. తక్షణమే జివో నెంబర్ 2ను ఉపసంహరించి, వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. గత 26 రోజులుగా శాంతియుతంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెను ఎస్మా చట్టపరిధిలోకి తీసుకువచ్చి సమ్మెను నిషేదించడం ప్రభుత్వ నియంతృత్వవైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం ఖాతరు చేయని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను క్రూర



చట్టాల ద్వారా అణచివేయాలని చూడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడంతోనే సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎమర్జెన్సీ కాలం నాటి నల్లచట్టం 'ఎస్మా'ను అంగన్వాడీలపై ప్రయోగించి సమ్మెను నిషేధించడంతో పాటు, సమ్మె కాలానికి జీతాల్లో కోత విధించడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. న్యాయ బద్ధమైన సమ్మెను నిరంకుశ చర్యల ద్వారా విచ్ఛిన్నం చేయాలనుకోవడం తీవ్ర అభ్యంత రకరం, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అడుగుజాడల్లో ఈఉద్యమాన్ని అణిచి వేయాలని చూస్తున్నదని వారు అన్నారు. సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా నిలబడవల సిందిగా వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు ప్రజలను కోరారు.

# మాదిగల పట్ల జగన్‌కు చిన్నచూపు తగదు : ఎంఆర్‌పిఎస్ ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రకాశం భవన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమావేశానికి అనుమతి నిరాకరించడాన్ని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఒంగోలు అంబేద్కర్ భవనం నుండి ర్యాలీగా బయలుదేరి నిత్యం దగ్గర గల అంబేద్కర్ విగ్రహం, చర్చి సెంటర్ మీదుగా ఒంగోలు కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తొరటి ఆనంద్ మాదిగ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఎక్కువ శాతం మాదిగల అండతోటే గెలిచిందన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఐదు సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో శాంతియుతపందాలు మాదిగ విద్యార్థుల జాతీయమీటింగ్ జరుపుకోవడానికి పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు. మాదిగల పట్ల రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆనంద్ మాదిగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ, ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జి తిరిగింది బాబు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు పందిటి కాశీరావు, ఎంఎస్పీ సీనియర్ నాయకులు పూనూరు కృష్ణాపర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు జనరాజు పల్లి ఆంజనేయులు మాదిగ అంగలకుర్తి ప్రసాద్ మాదిగ, ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు ఎండ్లూరి రాజారావు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆనాల సురేష్, జిల్లా నాయకులు జొన్న బాలాజీ, చిప్పలపల్లి సురేష్, పులుసు కోటేశ్వరరావు, అబ్బూరి రవి, యశోద, తేళ్ళ వెంకటేశ్వర్లు, బుట్టి సాల్మన్, పొదిలి మండల అధ్యక్షుడు సురేష్ రాజు, మెత్తాల అభిషేక్ మాదిగ, బుట్టి వెంకట్రావు, పాటిబండ్ల డేవిడ్, మోజెస్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల ఉద్యమంపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం

**- 26వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల ఉద్యమంపై ఎస్మాను ప్రయోగించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని నేతలు మండిపడ్డారు. అంగన్‌వాడీల సమ్మె శనివారంతో 26వ రోజుకు చేరింది. కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళనకు వివిధ ప్రజా సంఘాలు మద్దతు తెలియజేశారు. ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. అంగన్వాడీ పోరాటాన్ని కేంద్ర కార్మిక సంఘాలు అభినందిస్తున్నాయి.

ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభు త్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించి ఆరు మాసాల పాటు సభలు సమావేశాలు సమ్మెలు చేయరాదని చట్టం తీసుకురావటం చాలా దుర్మార్గమైన విషయం ఈ ఎస్మా చట్టాన్ని కేంద్ర కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించాయి. జిల్లా కేంద్రంలో జిఓ ప్రతులను దగ్ధం చేశారు.

# ఏపి విద్యార్థి యువజన జేఏసీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ ప్రకాశం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఒంగోలులోని శర్మ కళాశాల వద్ద గల విద్యార్థి జెఏసి కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ చేతులు మీదుగా నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా పెట్లూరు కార్తీక్, ప్రధాన కార్యదర్శిగా పిడతల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాము ను నియమించారు. వారితో పాటు ఒంగోలు డివిజన్ నూతన అధ్యక్షుడిగా నరసాపురం శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఓగిరలా సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా నేరం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి అవినాష్ కుమార్, కార్యదర్శిలుగా ప్రవీణ్ కుమార్, రవి కుమార్‌లను ఈ మేరకు నియమించారు.

ఈ సందర్భంగా రాయపాటి జగదీష్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులు విద్యార్థి యువజన జేఏసీ బలోపేతంకి కృషి చేయడంతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన వారికి కల్పించాల్సిన ఉద్యోగ ఉపాధి అవకాశాలపైన పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ సురేష్, కోటి, అశోక్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా రేషన్ బియ్యం తరలింపు



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం గ్రామంలో ఒక ఇంట్లో అక్రమ రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని సమాచారం తెలుసుకున్న గౌడౌన్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి నిలువ ఉంచిన బియ్యం కోసం వెతుకుతుండగా తన కళ్ళముందే ఒక ఆటోఅక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండడంతో అటుగా ఆటోని గమనించిన డిటి ప్రసాద్ చాకచక్యంతో తన సిబ్బందితో కలిసి వెంబడించి కందులాపురం రోడ్డు నుంచి సైదాపురం పోయే రోడ్డులో ఆటోను ఆపి డ్రైవర్ను అందులో ఉన్న వ్యక్తిని ప్రశ్నించగా ఇవి బియ్యం కాదు వేరే వస్తువులని డిటి ప్రసాద్ వాటిని చూపించమని గట్టిగా నిలదీయగా భయంతో ఇద్దరు పారిపోవడానికి ప్రయత్నించారు. తన సిబ్బందితో ఆ ఆటోలోని వస్తువులను పరీక్షించగా ప్రభుత్వానికి సంబంధించిన పేదల రేషన్ బియ్యం అని గమనించి ఆటోను, వారిద్దరిని అదుపులో తీసుకుని కంభం లోని మండల రెవెన్యూ ఆఫీసుకు తరలించారు .అలాగే ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించగా కొంతమంది వ్యక్తులు మార్కాపురం కేంద్రంగా ఈ అక్రమ రేషన్ బియ్యాన్ని వ్యాపారం చేస్తున్నారని సమాధానం ఇచ్చారు. డీటి ప్రసాద్ వీళ్ళ వాంగ్మూలాన్ని తీసుకొని వారి స్టేట్మెంట్ రికార్డ్ చేసి ఆ తర్వాత ఆ బియ్యాన్ని గోడౌన్ కు తరలించి అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని డిటి ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం పంచిపెట్టే బియ్యాన్ని ఇలా పందికొక్కుల్లా తిని బడాబాబులు వ్యాపారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి మరలా జరగకుండా అహర్నిశలు రాత్రింబగళ్లు శ్రమిస్తామని పేదలకు చెందిన బియ్యాన్ని అవి పేదలకే చెందాలని డిటి ప్రసాద్ తెలిపారు.











గరికపాటి లక్ష్మయ్య

## 60 ఏళ్ల వయసులోనూ.. అన్నీతానై...

ఆరు పదుల వయస్సు లోకూడా ఇరవై ఏళ్ళ యువకుడి మాదిరిగా అన్నీ తానై ఎడ్ల బల ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. ఆయన ఎవరో కాదు దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ తండ్రి లక్ష్మయ్య. 60 ఏళ్ల వయసులో ఉత్సాహంగా, ఉల్లాసంగా తిరుగుతూ పోటీలకు వచ్చిన వారితో మాట్లాడుతూ భోజనాలు చేసారా, వసతి బాగా వుందా, ఏమైనా ఇబ్బందులుంటే తెలియజేయండి అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఉత్సాహంగా తిరుగుతున్నారు. ఎడ్ల బల ప్రదర్శన చేసేందుకు వచ్చిన వారిని భోజనం చేసారా లేకపోతే చేయండంటూ కోరారు. పది రోజుల నుంచి ఎడ్ల బల ప్రదర్శన జరిగే ప్రదేశంలో ఉంటూ గ్రౌండ్ చదును దగ్గర నుండి ఏర్పాట్లు పూర్తయ్యే వరకు దగ్గర ఉండి చూసుకున్నారు. గరికపాటి లక్ష్మయ్య ఆయన స్వగ్రామం గొట్టిపాడు గ్రామ సర్పంచ్‌గా పనిచేసారు. ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన అంటే తనకు ఎంతో ఇష్టమని, తమ తాతల తరాల నుంచి పందెపు ఎడ్లు తమకు ఉన్నాయని, ప్రస్తుతం ఇప్పుడు కూడా మూడు జతలు ఉన్నాయని ఆయన చెప్పారు.






# గరికపాటితో దర్శికి ముందస్తు సంక్రాంతి

## ఆట్టహాసంగా ప్రారంభమైన జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శనలు

## ప్రారంభించిన దర్శి జనసేన నేత గరికపాటి వెంకట్, ఇన్‌ఛార్జి రమేష్‌బాబు

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన జగన్‌రెడ్డి: వెంకట్

## రాబోయేది తెదేపా, జనసేన ప్రభుత్వమే: బోటుకు రమేష్‌బాబు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన ఆట్టహాసంగా శనివారం ప్రారంభమయ్యాయి. దర్శికి వారం రోజులు ముందే సంక్రాంతి పండుగ వచ్చినట్టు పోటీలు నిర్వహిస్తున్నారు. నాలుగు పళ్ళ విభాగంలో శనివారం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 38 జతలు ఎడ్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్, ఇంచార్జ్ బోటుకు రమేష్, జనసేన రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, దర్శి మాజీ ఎమెల్యే కుమారుడు జనసేన నాయకులు దిరిశల యేసురెడ్డి, బిజెపి నియోజకవర్గం నాయకులు యేరువా లక్ష్మినారాయణరెడ్డి ప్రారంభించారు. ఎడ్ల పోటీలను తిలకించటానికి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దర్శి పట్టణంలో భారీగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకుంటున్నాయి. అద్దంకి-దర్శి రోడ్డులో భారీ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. అదేవిదంగా నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామంలో ఎడ్ల బల ప్రదర్శనకు సంబదించిన ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. ఎడ్ల బల ప్రదర్శను తిలకించడానికి వచ్చే ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ప్రాంగణంలో భారీ ఎల్‌ఈడి స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంతో పాటు పలు జిల్లాలు నుంచి పోటీలను తిలకించేందుకు రైతన్నలు వచ్చారు. ప్రాంగణమంతా టిడిపి, జనసేన, ఫ్లెక్సీలు, జెండాలు ఎర్పాటు చేశారు. పోటీలను తిలకించేందుకు వచ్చిన మహిళలకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు.



### ఉద్యోగులపై సీఎం జగన్ కక్ష సాధింపు

ప్రజా వ్యతిరేక విధానాలు పాటిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వైకాపా ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. జగన్ నిరంకుశత్వ పాలన చేస్తున్నారని, ఇటువంటి పాలన చేసిన వాళ్ళు కాల గర్భంలో కలసి పోయా రని దుయ్యబట్టారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి వచ్చిన కంపెనీ లు కూడా పారిపోయేలా చేశారని ఎద్దేవా చేశారు. అన్ని వ్యవస్థలను నాశనం చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసారని ధ్వజ మెత్తారు. ఉద్యోగులపై కక్ష పెంచుకొని వారు అడుగుతున్న న్యాయమైన సమస్యలు కూడా తీర్చడం లేదని, పక్క రాష్ట్రాల్లో ఇచ్చే వసతుల్లో సగం కూడా మన రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఇవ్వకపోవటంతో అంగన్వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఆందోళనకు దిగారన్నారు. రాబోయిది తెదేపా, జనసేన ప్రభుత్వం అని ఉద్యోగులు న్యాయ మైన డిమాండ్ లు పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు.



### రాబోయేది తెదేపా, జనసేన ప్రభుత్వమే

రాష్ట్రంలో రానున్న వంద రోజులలో అధికారం చేపట్టేది తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వమేనని, జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు అహర్నిశలు పనిచేయాలని దర్శి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ బోటుకు రమేష్ బాబు పిలుపునిచ్చారు. జగన్ రాష్ట్రం లోని అన్ని వ్యవస్థలను నాశనం చేసారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా ఎమెల్యేకు ఓటమి భయం పట్టుకుందన్నారు. జనసేన రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళకు రక్షణ లేకుండా పోయిందని, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి మహిళలకు చేసిందేమీ లేదన్నారు. తల్లి, చెల్లెలికి గౌరవం ఇవ్వని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏమి చేస్తారని ప్రశ్నించారు. దర్శి మాజీ ఎమెల్యే దిరిశాల రాజ గోపాల్ రెడ్డి కుమారుడు యేసు రెడ్డి మాట్లాడుతూ జనసేన, తెదేపా ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. త్వరలోనే ఉమ్మడి మేనిఫెస్టో వస్తుందని ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం పలు అంశాలను పొందు పరుస్తామని తెలిపారు.

### హైలెట్‌గా నిలిచిన తక్కెళ్ళపాడు ఎడ్ల జత

గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన సి.బి.ఎస్ బుల్స్ హైలెట్‌గా నిలిచాయి. ఆ ఎడ్ల జత లక్ష్మి అనే యువతి ఆధ్వర్యంలో పోటీలో పాల్గొన్నాయి. డ్రైవర్ లక్ష్మి ఎడ్లను చాకచక్యంగా నడపటం పలువురిని అశ్చర్యానికి గురి చేసింది. అంతకు ముందు 8 జతలు ఎడ్లు బల ప్రదర్శన నిర్వహించారు. 15 నిమిషాల సమయంలో పోతురాజు ఎడ్ల జత 3645 అడుగులు లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. లక్ష్మికి చెందిన ఎడ్ల జత 3600 అడుగులు లాగగా మరో 29 సెకన్లలో 46 అడుగులు లాగితే లక్ష్మి ఎడ్లు ప్రథమస్థానానికి చేరతాయి. ఈ సమయంలో ప్రేక్షకుల కేరింతలు, ఈలల నడుమ 29 సెకనుల్లో 81 అడుగులు లాగి ప్రథమ చేరుకున్నాయి. దీంతో ఆమెతో ఫోటో లు దిగటానికి ప్రేక్షకులు ఎగబడ్డారు.

### దేశానికే ఖ్యాతి ఒంగోలు జాతి: నారపుశెట్టి

ప్రపంచంలోనే దేశానికి, రాష్ట్రానికి ఒంగోలు జాతి వృషభ రాజాలు ఖ్యాతిని తీసుకువచ్చాయాని మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. దర్శి లో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమెల్యే పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో భారీ ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేసిన గరికపాటి వెంకట్ ను ఆయన అభినందించారు. అనంతరం ఎడ్ల బల ప్రదర్శనను ప్రారంభించారు. మాజీ ఎమెల్యే పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, నియోజకవర్గం నాయకులు కలవకొలను చంద్ర శేఖర్, 19వ వార్డు కౌన్సిలర్ దారం సుబ్బారావును జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఘనంగా సన్మానించారు.







## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కింది

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఏర్పడి నాలు గున్నర సంవత్సరాలలో ఇచ్చిన హామీలను సంక్షేమ కార్యక్రమాలన్నీ అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. వైఎస్ఆర్ నూతన పింఛన్ల కానుక కార్యక్రమం మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ ప్రాంగణంలో శనివారం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ అర్హత కలిగిన పెన్షన్ లబ్ధిదారులకు3000 పెన్షన్ ఇచ్చిన రాష్ట్రం భారతదేశంలో ఒక్క మన రాష్ట్రమే అన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారన్నారు అధికారంలో ఉన్నప్పుడు పేదవారు చంద్రబాబు నాయుడుకి గుర్తుకు రారని ఇప్పుడు అవి ఇవి ఇస్తామంటే ప్రజలు నమ్మిపరిస్థితి లేరన్నారు. నా రాజకీయ జీవితంలో ఎంపీపీ నుండి పార్లమెంటు వరకు పదవులు చేశానని నన్ను పార్లమెంటుకు పంపించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటానన్నారు. తాత్కాలికమైన ప్రలోభాలకు లోనై పార్టీ మారవద్దని ఎవరు ఎన్ని





కుయుక్తులు చేసిన మరల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ వైయస్సార్ అభ్యర్థిగా డాక్టర్ ఈవూరి గణేష్ ని నియమించటం జరిగిందన్నారు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండి కృషిచేసి ఎమ్మెల్యేగా గెలిపించి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని మోపిదేవి కోరారు. నియోజకవర్గ ఇంఛార్జి గణేష్ మాట్లాడుతూ ఎంపీ మోపిదేవి కృషి ఫలితమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభ్యర్థిగా నాకు అవకాశం ఇవ్వటం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మనమంతా కలిసికట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి రేపల్లె నియోజకవర్గం లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నూతన పింఛన్ దారులకు 3000 పింఛన్ అందించారు ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మల్లికార్జున రావు, ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు,డి.సి.ఎమ్.ఎస్.చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి మదన్, తాసిల్దార్ నెహ్రూ బాబు,మరక శ్రీనివాసరావు, శ్రీ మగదారమ్మ తల్లి మెకానిక్ ఫిషింగ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, కూచిపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ పందరబోయిన బసవపున్న య్య,ప్రసాదం వాసుదేవ, సర్పంచులు ,ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక భాష్యం స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంలో జరిగాయి. ఈనాటి కార్యక్రమానికి ప్రిన్సిపల్ కెవి నాగరాజు అధ్యక్షత వహించారు సంక్రాంతి పండగ అతిపెద్ద పండుగ మూడు రోజులు పాటు జరుపుకుంటారు. భోగి రోజు చిన్నపిల్లలు భోగి పండ్లు పోయుట, సంక్రాంతి రోజు సూర్యుడు మకర రాశిలో ప్రవేశించుట, కనుమ రోజు పశువులను పూజించుట నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ముగ్గులు పోటీ నిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం, అలాగే కోడి పందెము ఆటలాడుచూ బసవన్న ఆటలు అదేవిధంగా విద్యార్థులు సాంప్రదాయ బద్ధమైన వస్త్ర దారణలో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచి గ్రామీణ వాతావరణమును తలపింప చేశారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.సుబ్బారెడ్డి, లిటిల్ ఛాన్స్ ఇంచార్జ్ హేమ సుధ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా నేతలను కలిసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: రా కదలిరా ఎన్నికల శంఖారావం బహిరంగ సభలో టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు దామచర్ల జనార్ధనరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ లను టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కలిశారు. శనివారం కనిగిరి టిడిపి కార్యాలయంలో గౌరవప్రదంగా కలిసి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, మాజీ జడ్పీటీసి బొల్లా మహాలక్ష్మమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి సుజాత, దేవరపు రమణమ్మ, గొడుగులూరి కిరణ్, పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు ఇంటి వద్దకే పింఛన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వాలంటీర్ల ద్వారా అవ్వ తాతలకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తెలియజేశారు. శనివారం మండలం లోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని అశోక్ బాబు అవ్వదాతలకు పెంచిన పెన్షన్ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం రోజుల తరబడి కార్యాలయాలు చుట్టూ,పెన్షన్ కోసం జన్మభూమి కమిటీల చుట్టూతిరిగే వారన్నారు,ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అర్హత ఉన్న ప్రతి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్టు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఇఓపిఆర్డి టి ఊహారాణి,ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరావు,జడ్పీటీసీ తిరువిధుల ఉదయభాస్కరిబాలాజీ, గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి చెన్నయ్య,ఉపసర్పంచ్ బూర్లె రామ ప్రసాద్, నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు,కుందేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప యాత్ర

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో 4వ రోజు వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు శనివారం ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శివారెడ్డి సూచనలు మేరకు బొమ్మలాపురం పంచాయతీ బోడె నాయక్ తండా పంచాయతీ దోర్నాల మండలం మండలం బిజెపి అధ్యక్షుడు ఎస్.వీరారెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యర్ర గొండపాలెం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఎనుములనాగేశ్వరావు మాట్లాడుతూ మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ 17 రకాల పథకాలను సభలో ప్రజలు క్లుప్తంగావివరించడం జరిగింది. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు ఉజ్వాల భవిష్యత్తు గ్యాస్ కనెక్షన్లు గ్రామస్తులకు ఉచితంగా అందజేయడం జరిగింది. అనంతరం పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్టేట్



కౌన్సిలర్ నెంబర్ బీ.మల్లారెడ్డి, శ్రీనివాసులు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నియోజకవర్గ అధ్యక్షుడు కొండే పోగు సమూయేలు, నియోజకవర్గ పీఎం విశ్వకర్మ అల్లూరు రెడ్డి లక్ష్మీరెడ్డి, చిట్టి హర్షవర్ధన్ రెడ్డి, అమ్మిరెడ్డి పెద్ద లక్ష్మీరెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచులు, వాలంటీర్‌లు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పెంచిన పింఛన్లు పంపిణీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల సచివాలయంలో వైయస్సార్ పింఛన్ కానుక పెంచిన రూ.3వేలు నగదును వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అజార్, శివ, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాబు కోసం కనిగిరి వెళ్లిన టిడిపి నేతలు



పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కనిగిరి టిడిపి కార్యాలయంలో కలిసేందుకు టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య ఆధ్వర్యంలో భయలు దేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, టిడిపి నాయకులు కడప ఓబుల్ రెడ్డి, ఏనుగంటి నాగేంద్రబాబు, మూలె సత్తిరెడ్డి, కోమటిగుంట్ల వీరయ్య, బద్దిపూడి ఎబినేజర్ పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై అవగాహన

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపోలు గ్రామపంచాయతీ పరిధిలోని కొర్రప్రోలు పెద్దమంతనాల చెంచుకుంట రోలపెంట గూడెంలో, బొమ్మలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గండి వీరయ్య కాలనీ తూర్పు బొమ్మలాపురం గూడెం బ్రహ్మంగారి గుడి కాలనీ, బోడె నాయక్ తాండ గ్రామపంచాయతీలోని బోడె నాయక్ తాండ గూడెంలో శనివారం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియంలో భాగంగా చెంచులందరికీ పక్కా గృహాలు, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి పోషణ యోజన, ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ యోజన, ప్రధానమంత్రి జన ధన యోజన, సుకన్య సమృద్ధి యోజన, వన్ ధన్ వికాస కేంద్రాలు, అందరికీ ఆరోగ్యం, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు అనే పథకాలపై చెంచులకు అవగాహన కల్పించడం జరిగినది.




ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వేణుగోపాల్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నాసర్, రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వినయ్ కుమార్, సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు రాము, సంధ్యారాణి ,వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి వీఆర్వో ఆనందరావు, వైయస్సార్ కేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ కె.మోహన్ రావు, ఐటిడిఏ జూనియర్ సాంకేతిక సహాయకులు, అన్ని చెంచుగూడెంల ప్రజలు పాల్గొనడం జరిగినది.

## డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి వైపు పలు రాజకీయ పార్టీల చూపు...?



మార్కాపురం,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాం గ్రెస్ పార్టీలో తనకు సరైన గుర్తింపు, గౌరవం లేకపోవడంతో డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి గత కొంతకాలంగా ఆ పార్టీలో క్రియా శీలకంగా వ్యవహరించకుండా స్తబ్దతగా ఉన్నా రు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుం డడంతో ఇదే అదునుగా రామచంద్రారెడ్డిని తమ పార్టీలో చేర్చుకునేం దుకు అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఇటు రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ లు ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలుస్తుంది.ఈయన విద్యార్థి దశలోనే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్‌యుఐలో చురుకైన పాత్ర పోషించారు. అందులో భాగంగా ఎస్‌కెడి యూనివ ర్సిటీలో విద్యార్థి సంఘం అధ్యక్షులుగా పనిచేసే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం యువ జన కాంగ్రెస్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికార ప్రతినిధిగా సమర్థవంతం గా పని చేశారు.రాష్ట్ర విభజన అనంతరం 2014 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మార్కా పురం నియోజక వర్గం నుండి పోటీ చేశారు. అలాగే 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో నుండి పట్టభద్రుల తరఫున పోటీ చేశారు. ఈయన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వున్న సమయంలో పలు టీవీ చర్చ వేదికల్లో ప్రజా సమస్యలపై తనదైన శైలిలో మాట్లాడుతూ ప్రజలను బాగా ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నిరంతరం కరువు కాటకాలతో సతమత మవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఏలూరికి మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీ కూడా తిరిగి తమ వైపు లాక్కునేందుకు అరాట పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన, అందుకు తగ్గట్టు లోతైన విశ్లేషణ,మంచి వాక్చాటి పటిమ ఉన్న యువ నాయ కులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డిని ఎలాగైనా తమ తమ పార్టీలోకి చేర్చుకునేందుకు ఇటు బిజెపి, అటు తెలుగుదేశం పార్టీలు పావులు కదుపుతున్నట్లు సమాచారం. అందులో భాగంగా ఆయా పార్టీల కీలక నేతలు డాక్టర్ ఏలూరితో టచ్‌లోకి వచ్చినట్లు అయన అనుచరులు పేర్కొంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డాక్టర్ ఏలూరి పయనం ఎటు సాగనుందో వేచి చూడాలి.

## నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం అద్దంకి పట్టణ మరియు మండల పరిధిలోని పలు ప్రాంతాలలో పర్యటించనున్నట్లు కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 10:30 కి మండలంలోని వేలమూరి పాడు గ్రామంలోను, 11 గంటలకి పట్టణంలోని 9వ వార్డు, 11:15 కు వీఎన్ఎస్ కళ్యాణ మండపం అనంతరం 11:30 గంటలకు అద్దంకి పురపాలక సంఘ కార్యాలయం వద్ద జరుగుతున్న కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలపనున్నట్లు కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు.

## 'ధర్మవరం చారిత్రక వైభవం' పుస్తక పరిచయ సభ

అద్దంకి, మేజర్ న్యూస్: విద్వాన్ జ్యోతి చంద్రమౌళి రచించిన ధర్మవరం చారిత్రక వైభవం పుస్తక పరిచయ సభ కార్యక్రమం మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊటుకూరు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఉబ్బా దేవ పాలన పుస్తకం గురించి పరిచయం చేస్తూ ధర్మవరం ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన గ్రామమని, ఇక్కడ జైనమత తీర్థకారులు కూడా ఇక్కడ నుండే మత ప్రచారం చేశారని చెప్పారు. జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ ఆదిమానవుల కాలం నుండి నేటి వరకు జరిగిన ధర్మవరం చరిత్రను వివరించారు. అద్దంకి శాసనం, కందుకూరు శాసనం వేయించిన పండరంగని గురించి చరిత్రను కళ్ళముందు చూపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బూదాటి సుధాకర్ రావు ధర్మవరపు చారిటీస్ అధ్యక్షులు ధర్మవరపు హరిబాబు, ధర్మవరపు శ్రీనివాసరావు, ధర్మవరపు శ్రావణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఉన్నారు.



## పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల జీవిత సాఫల్య పురస్కార కరపత్ర ఆవిష్కరణ

అద్దంకి, మేజర్ న్యూస్: పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల జీవిత సాఫల్య పురస్కార కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం పట్టణంలోని రోటరీ కార్యాలయం నందు శనివారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ జీవిత సాఫల్య పురస్కారం 2024 ను ప్రముఖ కవి నటుడు దర్శకుడు సినీ రచయిత నాటక రచయిత అయిన తనికెళ్ల భరణి అందజేయనున్నట్లు తెలిపారు. భారతీయ చలనచిత్ర నటుడు, తెలుగు భాషాభిమాని తనికెళ్ల భరణి హాస్య నటునిగా, విలన్ గా, వైవిధ్యమైన పాత్రలు పోషించిన క్యారెక్టర్ ఆర్టిస్టుగా ప్రేక్షకుల ఆదరణ పొందారని ప్రముఖ సినీ విశ్లేషకులు వారనాసి రఘురామ శర్మ అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ నటుడు భరణి అని వారు దర్శకత్వం వహించిన మిధునం తెలుగువారి సాంప్రదాయాలను ప్రతిబింబించిందని నోరార శివ అని గానం చేస్తూ నాలోన కలడు శివుడు నీలోన గలడు శివుడు అని కీర్తించిన పరమ భక్తుడు భరణి అనే దేవ పాలన అన్నారు. ఈనెల 7వ తేదీన ఆదివారం ఉదయం నాగులపాడు రహదారిలోని కామేపల్లి కళ్యాణ మండపం నందు జరుగు జీవిత సాఫల్య పురస్కార సభ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని డివిఎం సత్యనారాయణ రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు కార్యదర్శి చప్పిడి వీరయ్య కోరారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు.



## పిల్లోడి ఆచూకీ తెలిస్తే సంప్రదించండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ఇంటి నుంచి బయటకు వచ్చి ఆయోమయంగా సంచరిస్తూ పోలీసు సంరక్షణలో ఉన్న బాలుగు ఆచూకి తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని ఎస్సై జనార్ధన్ సూచించారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామానికి చెందిన సాయి అనే బాలుడు ఇంటి నుంచి బయటకు వచ్చి ఇంటికి ఎట్లా వెళ్ళాలో అర్థం కాక సంచరిస్తుండగా స్థానికులు శనివారం ఈపూరుపాలెం పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ బాలుడుతో మాట్లాడగా తన పేరు మాత్రమే చెప్పగలుగుతున్నాడని, తల్లిదండ్రుల పేర్లు చెప్పలేక పోతున్నాడని అన్నాడు. పిల్లవాడిని గుర్తించిన వారు ఎవరైన జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు బాలుడుకు సంబంధించిన సమాచారం అంద జేయాలని ఎస్సై జనార్ధన్ ప్రజలకు సూచించారు.



# యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యువత చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి మండలంలోని బూదవాడ గ్రామంలో బూద వాడ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు హాజరైనారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బూదవాడలో జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించటం ఆనందంగా ఉందని, నిర్వహకులను అభినందించారు. తొలుత క్రీడాకారులను నిర్వాహకులు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు పరిచయం చేశారు. అనంతరం క్రీడాకారులను ఉత్సాహాన్ని నింపేందుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బ్యాటింగ్ చేశారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. నిర్వహకులు మాట్లాడుతూ గెలుపొందిన టీంలకు మొదటి బహుమతి రూ.15,116, రెండవ బహుమతి రూ.9,116, మూడవ బహుతి రూ.9,116 లు ముఖ్యఅతిధిలు చేతుల మీదగా బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బూదవాడ సర్పంచ్ జె.మరియమ్మ,మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి మేదరమెట్ల శ్రీనివాసులు, దుద్దుకూరి బ్రహ్మయ్య, ఎంపిటిసి చిన్నపరెడ్డి సుశీల, పంచాయతీ సెక్రటరీ శంకర్, జె.యాకోబు, డి.సంజీవరెడ్డి, డి.శ్రీను, డి.విజయ్, డి.తరుణ్, జి.హరీష్, పి.లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.


## వైఎస్సార్ బీమా నగదు అందజేత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలోని (7వ సచివాలయం) పరిధిలోని 16వ వార్డులోని ఇజ్జగిరి అరుణ, రాజవరపు అరుణకు ఇటీవల వాళ్ల భర్తలు చనిపోవటం జరిగింది. వారికి ప్రభుత్వం వైఎస్సార్ భీమా నగదు లక్ష రూపాయలు అందించటం జరిగింది. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్య మంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, సంత నూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి చంద్ర, కౌన్సిలర్లు మేకల సులోచన ఎల్లయ్య, ఆముదాలపల్లి ప్రమీల రాంబ్రహ్మం కు కృతజ్ఞతలు తెలియజేయంట జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మంచా హరికృష్ణ, కె.సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాసరావు, వార్డు అడ్మిన్ సెక్రటరీ ఏబ్రా, వెల్ఫేర్ సెక్రటరీ తిరుపతయ్య మరియు నాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళికా బద్ధమైన కృషితోనే విజయం

చీరాల, మేజర్ న్యూస్: గ్రూపు-2కు సిద్ధం అయ్యే వాళ్ళు ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తేనే విజయం సాధించవచ్చునని శాసన మండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు సూచించారు. స్థానిక పాపరాజుతోటలోని ఎస్‌జె రంగనాయకులు-బాపనమ్మ కళ్యాణ మండపంలో శనివారం గ్రూపు-2పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా గ్రూపు-1 అధికారి రాయుడు రవికుమార్ మరియు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావులు మాట్లాడుతూ ప్రతి రోజు కొంత సమయం పత్రికలను చదవాలని సూచించారు. ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలని లక్షల సంఖ్యలో పోటీ పడుతుంటారని, ప్రామాణికమైన పుస్తకాలను అధ్యయనం చేసి నోట్స్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం రెండు స్టడీ మెటీరియల్‌ను అభ్యర్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్రా రామారావు, బి బిక్షాలుబాబు, షేక్ జానీభాషా, పి సురేష్, కుర్రా శ్రీనివాసరావు, పి సీతారామరాజు, కె వీరాంజనేయులు, జయరాజు, పుష్పరాజ్, జయశీలరావు, సాయిరాం, మనోజ్, భగవాన్‌దాస్, కె విజయ కుమార్ తదితర జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 8వ గంథమహోత్సవం ప్రారంభం

చీరాల, మేజర్‌న్యూస్: ఈ నెల 8వ తేదీ సోమరం సాయంత్రం గంధ మహోత్సవం ప్రారంభమైతుందని దర్గా పెద్దలు తెలిపారు. స్థానిక జాండ్రపేట శ్రీదాదా అమీన్ పీర్ స్వాముల వారి 48వ గంధ మహోత్సవం సందర్భంగా శనివారం దర్గాలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 6గంటలకు గంధ మహోత్సవాన్ని ప్రారంభించి, రాత్రి 9గంటలకు బయస్ అనగా సూఫితత్వ విశిష్టతను సూపి గురువుల మహిమలను వారి జీవిత చరిత్రను ప్రవచనాల రూపంలో ఉపన్యసిస్తారన్నారు. అదే విధంగా అనంతరం రాత్రి 12 గంటలకు శ్రీవారి గంధం మెరవని దర్గా నుంచి బయలు దేరి పకీర్ల జల్సాలతో, బ్యాండ్ వాయిద్యాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో భాణా సంచా కాలుస్తూ అతి వైభవంగా జాండ్రపేట పురవీధుల్లో నగరోత్సవం నిర్వహించి, తెల్లవారు జామున ద్గాకు చేరకుంటామన్నారు. అనంతరం కడప పెద్ద దర్గా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ హజరత్ క్వాజ సయ్యద్ షా అరిపుల్ల మహమ్మద్ స్వాముల వారు గంధం చదివించెదరన్నారు. తదనంతరం 9వ తేది మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు అఖండ దీపారాధన కార్యక్రమం స్వాముల వారి చేత జరిపించబడి భక్తులందరికీ ఆశీర్వచనాలు అందజేస్తారని అన్నారు. ఈ నెల 10వ తేది బుధవారం 8గంటలకు తెహలేల్ కార్య క్రమం జరుగుతుందని, భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని తిలకించి, ఆధ్యాత్మిక విశిష్టతను పొందాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలీఖాన్, వలీఖాన్, ఎన్‌వి శివయ్య, ఎస్‌కె కరిముల్లా, మస్తాన్ షరీఫ్, అహ్మద్‌ఖాన్, ఇమామ్‌బుడే, ఆర్ చక్రవర్తి తదితర దర్గా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## అంగన్వాడీపై ఎస్మా ప్రయోగం అరాచకం

కారంచేడు, మేజర్‌న్యూస్: న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుత నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై ఎస్మాను ప్రయోగించడం ప్రభుత్వ అరాచకమని సీఐటీయూ నాయకుడు పి కొండయ్య ధ్వజమెత్తారు. స్థానిక కార్యాలయం వద్ద శనివారం 26వ రోజు నిరవధిక సమ్మెను అంగన్ వాడీ కార్యకర్తలు కొనసాగించారు. ఈ సందర్భంగా పి కొం డయ్య మాట్లాడుతూ చట్టబద్ధమైన సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలపై బెదిరింపు చర్యలకు ప్రభుత్వం పాల్పడడం దుర్మార్గమని మండి పడ్డారు. న్యాయ బద్ధమైన సమస్యలను పరిష్కరించే తరకు వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెను కొనసాగిస్తూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, క్రీస్తురాజ్యం, కళ్యాణి, హఫీజ, శివలీల, ఆదిలక్ష్మి తదితర అంగన్ వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

చీరాల, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సీఐటీయూ కార్యదర్శి ఎన్ వసంతరావు గుర్తు చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 26వ రోజు నిరసన కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యర్తలు స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కార్యదర్శి వసంతరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పాద యాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశాడు. న్యాయబద్ధమైన అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందని మండిపడ్డారు. అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లాకార్యదర్శి రేఖ, ప్రమీల, అరుణ, కుమారి తదితరులున్నారు.



## లింకన్‌కు కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సీనియర్ నాయకుడు గొర్రెముచ్చు లింకన్‌కు ఘన నివాళి అర్పించారు. స్థానిక హరీష్‌పేటకు చెందిన నాయకుడు గొర్రెముచ్చు సోనీ తండ్రి అయిన లింకన్ మరణించిన విషయం తెలుసు కున్న కరణం బలరాం శనివారం సోనీ నివాస గృహానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా లింకన్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం సోనీని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల లలితా రాజశేఖర్, సల్లూరి అనిల్, గొట్టిపాటి ఎబి నేజర్, బండికళ్ళ నరేష్, జంగా ప్రేమ్‌కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## గడ్డం శ్రీనివాసరావుకు కరణం బలరాం నివాళి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాసరావుకు ఘన నివాళి అర్పించారు. మండలంలోని కీర్తివారి పాలెం గ్రామ నాయకుడు అయిన గడ్డం శ్రీనివాసరావు మరణించిన విషయం తెలుసు కున్న కరణం బలరాం శనివారం గడ్డం శ్రీనివాసరావు నివాస గృహాన్ని సందర్శించాడు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాసరావు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం గడ్డం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిమటా సాంబు, అక్కల శ్రీనివాసరెడ్డి, పులి వెంకటేశ్వర్లు, మచ్చా సువార్త, గడ్డం అశోక్, సోమయ్య, మసనం పోల్ రాజు, పులి హరికృష్ణ, నక్కల సుబ్బారావు, గవిని రమేష్, డాక్టర్ సూరిబాబు, పులిపాటి బాబురావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చక్రాయపాలెంలో బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ





అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండలంలోని చక్రాయపాలెం గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి పర్యటించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరించారు. మినీ మేని ఫెస్టో లోని పథకాలు అయినటువంటి మహాశక్తి పథకం ఏడాదికి మూడు సిలిండర్ల ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు 1500, తల్లికి వందనం ద్వారా ఏడాదికి 15 వేలు, యువ గళం ద్వారా యువతకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి, రైతులకు ఏడాదికి 20వేలు, బీసీలకు రక్షణ చట్టం, వంటి పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల్లో జగన్ రెడ్డి ఎన్ని హామీలు నెరవేర్చాడో ప్రజలకు నిజం చెప్పా లన్నారు. జగన్ రెడ్డి తాను పాదయాత్రలో మొత్తం 730 హామీలు ఇచ్చాడని ఇటీవల కేంద్ర కార్యాలయంలో కూడా ఆ హామీలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో కూడిన కర దీపికను ఇటీవల విడుదల చేయడం జరిగింది అన్నారు. అందులో కేవలం 109 హామీలు మాత్రమే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని నిసిగ్గుగా అబద్ధాలు ఆడుతున్నాడని, 85శాతం హామీలు ఎగ్గొట్టి ప్రజలకు మోసపూరిత మాటలు చెప్తున్నాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో చూస్తే జగన్ రెడ్డికి టిడిపి మేనిఫెస్టో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే దానిలో మూడు లక్షల కోట్లను కేవలం సంక్షేమానికే ఖర్చు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తమ హయాంలో ప్రతి పైసా ఎక్కడ ఎవరికి ఖర్చు పెట్టామని వివరాలను కూడా ఆ పుస్తకంలో పొందుపరిచామని తెలిపారు. వైసిపి అధికారంలోకి రాగానే 3000 పింఛన్ ఇస్తానని చెప్పిన వ్యక్తి చివరి మూడు నెలల్లో 3000 ఇవ్వటం మోసం చేయడం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జగన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి, నీతి నిజాయితీ ఉంటే పింఛన్దారులు ఈ నాలుగేళ్లలో నష్టపోయిన సొమ్ము పైసలతో సహా తక్షణమే వారికి ఇవ్వాలని అన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపా జనసేన గెలుపు ఖాయమని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## చంద్రబాబును కలిసిన టిడిపి మహిళలు

**- కనిగిరి టిడిపి కార్యాలయంలో చంద్రబాబుకు పుష్పగుచ్చం అందజేసిన పువ్వాడి తిరుపతమ్మ, బొల్లా మహాలక్ష్మమ్మ**



పామూరు, మేజర్‌న్యూస్: రా కదలిరా ఎన్నికల శంఖారావం బహిరంగ సభకు కనిగిరికి వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టిడిపి మండల మహిళా నేతలు కలిశారు. శనివారం టిడిపి కార్యాలయంలో మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, మాజీ జడ్పీటీసి బొల్లా మహా లక్ష్మమ్మలు చంద్రబాబుకు పుష్పగుచ్చం అందజేసి రాష్ట్రంలో ప్రజానీకం సైకిల్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని చంద్రబాబుకు తెలిపారు. దేవరపు రమణమ్మ, పువ్వాడి సుజాత తదితరులు నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు.

## నెమలిగుండ్ల రంగస్వామిని దర్శించిన ఎమ్మెల్యే అన్నా

**- మేడంవారిపల్లె సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ**

**- ఎమ్మెల్యే అన్నానే వైసీపీ అభ్యర్థి అంటూ హోరెత్తిన నాయకులు, అభిమానులు**

రాచర్ల, మేజర్‌న్యూస్: ప్రతి నిత్యం, నిరంతరం జనంతో మమేకమై పర్యటనలు చేసే గిద్దలూరు ఎమ్యెల్యే అన్నా రాంబాబు శస్త్ర చికిత్స అనంతరం తిరిగి శనివారం రోజు ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా ఇంటి ఇలవేల్పు అయిన రాచెర్ల మండలం జే.పి.చెరువు గ్రామ సమీపంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నెమలిగుండ్ల క్షేత్రంలో వేద పండితులు సారథ్యంలో నిర్వహిస్తున్న ఏకోత్తర సహస్ర కళశాభిషేక మహా సుదర్శన యాగంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే అన్నా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, ఈఓ, అర్చకులు ఎమ్మెల్యే అన్నాకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం అందుకున్నారు.



## సబ్ స్టేషన్ భూమిపూజ మహోత్సవంలో ఎమ్మెల్యే అన్నా

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలం మేడంవారిపల్లె గ్రామంలో కొత్తగా మంజూరైన 33/11 కె.వి.విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని శనివారం భూమిపూజ నిర్వహించారు. ముందుగా మండల వైస్సార్ సీపీ నాయ కులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనారోగ్య కారణాలతో కొన్ని రోజులుగా విశ్రాంతి తీసుకున్న రాంబాబు తిరిగి ప్రజల మధ్యకు రావ డంతో వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఆయన అభిమానులు ఉత్సా హభరితులయ్యారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయనను ఆప్యాయంగా పలకరిస్తూఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా అన్నా మీరే పోటీ చేయాలనీ పలువురు నాయకులు, అభిమానులు ఎమ్మెల్యే అన్నాకు మద్దతూ తెలుపుతూ నాయకులు కార్యకర్తలు జేజేలు పలికారు.



## గొట్లగట్టు కస్తూరిభా పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్లు కస్తూరిభా పాఠశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు రకరకాల ముగ్గులు, గొబ్బెమ్మలు, హారిదాసుల వేషధారణలు చేశారు. ఆయా కార్యక్రమాలను ప్రిన్సిపల్ రాఘువ సురే ఖ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: బెదిరింపులకు, నిర్బంధాలకు లొంగేది లేదు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను ఉదృతం చేస్తాం సిఐటియు జిల్లా నాయకులు సోమయ్య. గత 11 రోజులుగా మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకుండా సమస్యలు పరిష్కారం చేయకుండా కార్మికులను విధుల్లోకి చేరి సమ్మె విరమించాలని అధికారులు ఒత్తిడి చేయడానికి సిఐటియు జిల్లా నాయకులు సోమయ్య ఖండించారు. 12వ రోజు సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్యాలయం గేట్ మూసివేసి ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ శనివారం మున్సిపల్ కార్యాలయం మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సోమయ్య మాట్లాడుతూ వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అన్ని తరగతుల కాంట్రాక్ట్ కార్మికులకు గ్రాటివిటీ అమలు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా కూడా ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూదురుతోనే జగన్మోహన్ రెడ్డి, జైలు నుంచి బయటకు రావడం జరిగిందని , తమ బెయిల్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తున్నారని కానీ కార్మికుల విషయంలో ఎందుకు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, కార్మికులను బెదిరించడం మానుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.సుబ్బరాయుడు, మార్కాపురం ఇంజనీరింగ్ కార్మికులు గొట్టం హరికృష్ణ, ఎస్కే ఇమాంస, తప్పెట్ల శ్రీనివాసులు, నక్క శ్రీనివాసులు, గురజాల తిరుమలయ్య, పాపబత్తిన శివకృష్ణ, టి.శ్రీనివాసులు, గురునాథం, నందం వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

# పారిశుద్ధ్య కార్మికుల బిక్షాటన

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టనంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో మున్సిపల్ కార్మికులు తమ న్యాయమే డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో చేస్తున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె నాలుగవ రోజు కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా



పట్టణంలోని పలు దుకాణాలలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సిఐటియు నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని తన పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగించడమే జరుగుతుంది తప్ప వారి గొంతెమ్మ కోరికలు తీర్చమని ఎవరు అడగటం లేదని వారు అన్నారు.కరోనా లాంటి విపత్కర సమయంలో వైద్యులు, పోలీసులుతో సమానంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించిన పారిశుద్ధ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు చేయటం సరికాదని వారు అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగించడం జరుగుతుందని విచ్చిన్నం చేయాలని ప్రభుత్వం చేస్తే సమ్మెను మరింత ఉధృతంగా చేయడానికి అయిన సిద్ధమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నాయకులు వై.ఆనందమోహన్, సిఐటియు నాయకులు ఎస్.ఎ గౌస్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహేంద్ర, సిఐటియు నాయకులు శేషమ్మ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ల దొంగలు అరెస్టు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో జరుగుతున్న వరుస మోటార్ సైకిల్ దొంగతనాలు గురించి రాబడిన సమాచారం మేరకు మార్కాపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా పట్టణ స్థానిక ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు శనివారం నలుగురుని కస్టడీలోకి తీసుకొని వారి నుండి మార్కాపురం పట్టణానికి చెందిన మూడు మోటార్ సైకిల్లు మార్కాపురం రూరల్ చెందిన ఒక మోటార్ సైకిల్ పెద్దారవీడు పోలీస్ స్టేషన్‌కి చెందిన ఒక మోటార్ సైకిల్ కంభం పోలీస్ స్టేషన్‌కి చెందిన ఒక మోటార్ సైకిల్ మొత్తం 6 మోడల్



సైకిలను వారి నుండి స్వాధీనం చేసుకొని వారిని కోర్టు జడ్జి ముందు హాజరుపరిచారు. ఇందులో ఎటువంటి కాగితాలు చూసుకోకుండా తక్కువ ధరకు వస్తున్నావని దొంగతనంలోని మోటార్ సైకిళ్లను కొన్న వారిని కూడా ఈ కేసులలో ముద్దాయిలుగా చేర్చడమైనది. మార్కాపురం పోలీసు వారు చెప్పుటలో ఎటువంటి కాగితాలు లేకుండా మోటార్ సైకిళ్లను కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని అటువంటి సమాచారం ఉన్న ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని డాక్టర్ బి.శరత్ ఆకాంక్షించారు. శాస్త్రీయ దృక్పథం వారోత్సవాల సంద్ర్భంగా నిర్వహించిన సైన్సు సంబరాల పోటీలలో విజేత లకు కమల స్కూల్‌లో బహు మతి ప్రదానోత్సవం జరి గింది. ఈ సందర్భంగా బి.వి.నవీన, జి.అనితారెడ్డి, ఎం.శశి కుమార్ రెడ్డిలు, డాక్టర్ బి.శరత్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమల స్కూల్ ప్రిన్సిపల్ పి.పుల్లయ్య, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, ఓబీనబోయిన రామాంజనేయులు, మాండ్ల సాయిబాబు, నాగేళ్ల రమేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లాడ్జీలలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పొదిలి,మేజర్‌న్యూస్: లాడ్జీలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట సైదులు హెచ్చరించారు. శనివారం ఆయన పట్టణంలోని లాడ్జీ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. లాడ్జీల్లో రూమ్స్ కోసం వచ్చే వారి వివరాలు రిజిస్టర్‌లో తప్పక నమోదు చేయాలన్నారు. అలాగే వారి వద్ద నుండి ఆధార్ ప్రూఫ్ తీసుకోవాలని కోరారు. లాడ్జీలలో వ్యభిచారం,ప్యాకాట ఆడించడం,మధ్యం త్రాగించడం చట్టరీత్యా నేరమని,అలాంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వెంకట సైదులు హెచ్చరించారు.

# బాబు వద్ద భారీగా చేరికలు

### - ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పసుపు కండువాలు కప్పుకున్న 100 మందికి పైగా వైసీపీ నేతలు

### - ఇంటూరి నాగేశ్వరరావుపై చంద్రబాబు ప్రశంసల జల్లు



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు రాజకీయ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే వలసలు ఊపందుకోగా తాజాగా 100 మందికి పైగా వైసీపీకి చెందిన నేతలు, ఆ పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశంలో చేరారు. రా... కదలిరా కార్యక్రమంలో భాగంగా, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కనిగిరికి రాగా శనివారం ఉదయం ఆయన సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. కొత్తగా చేరుతున్న వారందరినీ ఇంటూరి నాగేశ్వరరావు పేరుపేరునా పరిచయం చేయగా చంద్రబాబు నాయుడు వారందరినీ





పలకరిస్తూ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజాగా పార్టీలో చేరిన వారిలో పంచాయతీ సర్పంచులు, వార్డు మెంబర్లు, వైసిపి కమిటీలలో సభ్యులు, పలువురు సీనియర్ కార్యకర్తలు ఉన్నారు. ప్రధానంగా ఉలవపాడు, గుడ్లూరు మండలాలకు చెందిన బీసీ నేతలు పసుపు కండవాలు కప్పుకున్నారు. ఉలవపాడు మండలం కృష్ణాపురం పంచాయతీ సర్పంచ్ మందాడి సుశీలమ్మ, స్థానిక వైసిపి నాయకులు మందాడి హనుమంతరావు, మందాడి వెంకటేష్, మందాడి మహేష్, మందాడి వినోద్ కుమార్, దేవండ్ల వెంకయ్య,దేవండ్ల వెంకటేశ్వర్లు,బండారు లక్ష్మయ్య,తిరుపతి వెంకయ్య,బొజ్జ చంద్ర, యనమల బాలయ్య, చల్లా వెంకటయ్య,కొల్లి గంగరాజు టిడిపిలో చేరారు. ఉలవపాడు గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులుదాసరి వెంకట్రావు, ఎస్టీ సెల్ నాయకులు పాలకీర్తి శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మద్దసాని నవీన్ కృష్ణ యాదవ్, స్థానిక నాయకులు రావినూతల రాజా, గొత్తుల శ్రీనివాసులు, జి. ఏడుకొండలు పార్టీలో చేరారు.గుడ్లూరు మండలం చేవూరు గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు ఉప్పు వెంకటేష్, వైసిపి నాయకుడు నక్కల వినోద్,దారకానిపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చల్లా రత్తయ్య,కందుకూరు మండలం కోవూరు గ్రామానికి చెందిన గుంటూరి శ్రీరాములు ఇంకా పలువురు వైసిపి కార్యకర్తలు చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేసి, రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని చంద్రబాబు నాయుడు వారికి సూచించారు.

**కందుకూరులో టిడిపి విజయంఖాయం....**

కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో సరికొత్త ఉత్సాహం ఉరకలేస్తోందని, ఇక్కడ తెలుగుదేశం విజయం నూటికి నూరుపాళ్ళు ఖాయమని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానిస్తూ అద్భుతంగా పనిచేస్తున్నావంటూ ఇంటూరి నాగేశ్వరరావు పై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కందుకూరు పట్టణ మండల పార్టీల అధ్యక్షులు సీనియర్ నేతలు, ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్ న్యూస్ : మార్కాపురం నియోజకవర్గంలోని శని వారం జరిగిన పలు వివాహ మహోత్స వాలకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాధ్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, మార్కాపురం మం డల అధ్య క్షులు తాటి రమేష్, మార్కాపురం పట్టణ నాయకులు బొందిలి కాశీరామ్ సింగ్, ఆది నారాయణ, షఫీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన పట్టణ నాయకులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై మార్కాపురం పట్టణానికి చెందిన రంగనాయకులు, రామశేషు, కాశీనాథ్, తటవర్తి సుబ్బారావు తదితరులు



మార్కాపురం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో పార్టీలో చేరడం జరిగినది. వీరికి మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ కో-కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు చింతల నాసరయ్య, బైసాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక అవ్వా తాతలకు వరం

### – మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

మర్రిపూడి, మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందిస్తున్న వైఎస్ఆర్ ఫెన్షన్ కానుక అవ్వా,తాలకు వరమని మున్సిపల్‌శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు.శనివారం స్థానిక మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన రూ.3000ల పెన్షన్ పంపిణీ



కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటీని నెరవేర్చారన్నారు. అందులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అవ్వా తాతలకు నెలకు రూ.3000 పెన్షన్‌ను అమలు చేశారన్నారు.దీని ద్వారా మండలంలో 5651 మందికి లబ్ధి చేకూరిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయనటువంటి సంక్షేమ కార్యక్రమాలు మన రాష్ట్రంలో అమలవు తున్నాయన్నారు. ఆయా సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మాచేపల్లి నాగయ్య,బోదా రమణారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి,ఇనుకొల్లు సుబ్బారెడ్డి,ఇనుకొల్లు మాదిరెడ్డి,సర్పంచ్ భాస్కర్,ఎంపిడివో సుదీపా,తహసిల్దార్ హరిబాబు,ప్రత్యేక అధికారి ఉదయ్‌భాస్కర్,జడ్పిటిసి మాకినేని సుధారాణి,సొసైటి అధ్యక్షులు బివి భాస్కర్‌రెడ్డి,ఎం వెంకట్రావ్ ,ఆయా శాఖల అధికారులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.



## 8న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 8వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు ఒంగోలు కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంట లకు నగరంలోని రామ్ నగర్ 2వలైన్‌లో ఉన్న మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12.30కి కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4 గంటలకు నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పొన్నూరుకి పూర్ణకుంభ పురస్కారం ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రాజమండ్రిలో ఈ నెల 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు భాష ఉత్సవాల్లో ప్రకాశంజిల్లా రచయితల సంఘం గత 60 సంవత్సరాలుగా జిల్లాలో తెలుగుభాషాభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నందుకు సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుకు పూర్ణకుంభ పురస్కారాన్ని ప్రదానం చేశారు. హైకోర్టు జస్టిస్ డి.కృష్ణమోహన్, ఆంధ్రరాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వఅధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ చైతన్యరాజు తదితరులు పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ మహాసభలలో ఆదికవి నన్నయ్య వేదికపై ప్రముఖ తెలుగు వాగ్గేయకారుడు రామదాసుపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రకాశం రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, సంఘ సభ్యులు మూడమంచు వెంకటేశ్వర్లు, అడ్వకేట్ రవికుమార్ పాల్గొన్నారు.







## అన్నా క్యాంటీన్ నిర్వహణ అభినందనీయం

**కనిగిరిలో రెండోరోజు పలు కార్యక్రమాల్లో మాజీ సీఎం చంద్రబాబు**

**365 రోజులు పూర్తయిన సందర్భంగా పైలాన్ ఆవిష్కరణ**

**పేదలకు భోజనం వడ్డించిన చంద్రబాబు, ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల ఆకలి తీర్చడం కోసం దాతల సహకారం, తన సొంత నిధులతో అన్నా క్యాంటీన్ నిర్వహించడం అభినందనీయమని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌కు 365 రోజులు పూర్తయిన సంధర్భంగా టీడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన పైలాన్‌ను చంద్రబాబునాయుడు ఆవిష్కరించి తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం అన్నా క్యాంటీన్‌లో పేదలకు నారా చంద్రబాబు నాయుడు, ఉగ్ర నరసింహారెడ్డి కలిసి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పేదల కోసం టీడీపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను వైసీపి ప్రభుత్వం తొలగించడం దుర్మార్గమని విమర్శించారు. పట్టణంలో టీడిపి ఆధ్వర్యంలో పేదలకోసం అన్నా క్యాంటీన్ నిర్వహిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అభినందించారు. పర్చూరు, అద్దంకి, కొండేపి ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, గొట్టిపాటి రవికుమార్, డోలాబాల వీరాంజ నేయస్వామి, ఒంగోలు, గిద్దలూరు, దర్శి, సంత నూతలపాడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఎమ్ అశోక్‌కుమార్‌రెడ్డి, నారపుశెట్టి పాపారావు, బిఎన్.విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, యర్ర గొండపాలెం టీడీపి ఇంచార్జి జి.ఎరిక్షన్‌బాబు, టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీని వాసులురెడ్డి, పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, వివిఆర్ మనో హరరావు, బేరి పుల్లా రెడ్డి, దొడ్డా వెంకట సుబ్బా రెడ్డి, ఎం.చెంచిరెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, యడవల్లి శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటే శ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

## క్విస్ కళాశాలను పరిశీలించిన డిఆర్వో శ్రీలత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే సాధారణ ఎన్నికలలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రము ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని పరిశీలించడానికి జిల్లా రెవిన్యూ ఆఫీసర్ ఆర్. శ్రీలత శనివారం స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కాలేజీని పరిశీలించారు. కాలేజీ నిర్వాహకులతో ఆయా విషయాలపై ఈ సందర్భంగా ఆమె చర్చించారు. ఈ భవనాలలోని గదుల కొలతలను అధికారులతో కొలిపించారు. ఇక్కడి పరిస్థితిని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్‌కు నివేదిస్తామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఒంగోలు ఆర్డిఓ విశ్వేశ్వర రావు, తహసిల్దార్ మురళి, ఇతర అధికారులు ఉన్నారు.




## పోలీసుల సమస్యలకు సత్వర పరిష్కారం

**'పోలీస్ గ్రీవెన్స్ డే'లో జిల్లా ఎస్పీ మలికగర్గ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన సేవ లందించేలా చేయడమే లక్ష్యంగా పోలీసు సిబ్బ ంది సమస్యలకు సత్వ రం పరిష్కారిస్తున్న ప్రకా శం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం 'పోలీస్ గ్రీవెన్స్ డే' నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది, హోం గార్డ్స్ వారి సస్పెండ్ నుండి రిలీవ్ ఇతర సమస్యలు గురించి అర్జీ రూపంలో ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలన్నింటినీ సావధానంగా విని, వాటికి తగిన పరిష్కార మార్గం చూపుతానని భరోసా ఇచ్చారు. వారి సమస్యలను సంబంధిత డిపిఓ సిబ్బందితో చర్చించి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు. విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది సతమతపడకుండా వారు వృత్తిపరంగా, ఆరోగ్యపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి తద్వారా సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే ప్రధాన లక్ష్యమని, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది వారి సమస్యలను తెలియజేసిన వెంటనే పరిష్కారిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో యం. సులోచన, ఐసీసీఆర్ సీఐ దుర్గ ప్రసాద్, అర్ఐ సీతారామరెడ్డి, స్పందన ఎస్సై శ్రీనివాసరావు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సుపరిపాలనకు నిదర్శనం

**వైయస్ఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్**




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్టంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉంటున్నారని వైసీపీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అమలు సుపరిపా లనకు నిదర్శనమని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నూతనంగా మంజూరైన పింఛన్లు వైయస్అర్ పెన్షన్ కానుక పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్టంలో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని ఇచ్చిన మాటప్రకారం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అనంతరం పలువురు లబ్ది దారులకు పింఛన్లు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా వైసీపీ టియుసి అధ్యక్షుడు మేకల చిన తిరపతయ్యయాదవ్ (బాలు),మండల సీనియర్ నాయకులు బి.వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, షేక్ బుజ్జి(సర్పంచ్), ఏ.చినవెంకటరెడ్డి, దేవ స్థానం చైర్మన్లు సిద్దు రమణారెడ్డి వెంకటరెడ్డి, యం.మొరార్జీ, మండల కోఆప్షన్ పఠాన్ మహబూబ్, సర్పంచులు మద్దిశెట్టి శైలజ నరసింహ, బొట్ల చిరంజీవి, చీర్లదిన్నే రాధలక్ష్మీ నారాయణ, యం.వసంతరాజు, యంపిటిసిలు యం.ఆర్. నారాయణరెడ్డి, యం.ప్రభావతి గురవయ్య, బి.ఆర్.మాల్యాద్రి, నాయకులు పులిమి ఆది నారాయణ, బి.రమణయ్య(యూత్) యం.అటే లయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, కె.రమణారెడ్డి, ఇర్ల వీరాంజనేయులు, కార్యదర్శి రాంప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం

**- ఇస్రో చైర్మన్ ద్వారా పిహెచ్‌డీ అవార్డు ప్రదానం -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ప్రముఖ క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డాక్టర్ కె. చంద్రశేఖర్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 5వ తేదీన జరిగిన జేఎన్‌టియు హైదరాబాద్ స్నాతకోత్సవంలో పీహెచ్డీ అవార్డును దేశంలోని అత్యున్నత ప్రభుత్వ సంస్థ ఇస్రోకు చైర్మన్ అయిన డాక్టర్ శ్రీధర పనికర సోమనాథ్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్విస్ సంస్థల చైర్మన్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ నిడమానూరి గాయత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, మెకానికల్ విభాగపు అధిపతి నవనీత కృష్ణన్, అధ్యాపకులు చంద్రశేఖరను అభినందించారు.

## అపెక్స్‌లో అంబరాన్నింటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూల్లో ఎమ్మెస్‌రెడ్డి క్రీడా మైదానంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు, సాంప్రదాయ వంటకాల ప్రదర్శన, బొమ్మలకొలువు, భోగి మంటలు, చిన్నారులకు భోగి పళ్ళు, ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణయితగా మరియు విశిష్ట అతిథిగా ఒంగోలు మండల విద్యాశాఖ అధికారిని ఎంఈవో -2 సరస్వతి దేవి ముఖ్య అతిథిగా ఒంగోలు అర్బన్‌డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఉడా మీనా వెంకట్ విచ్చేశారు. ముగ్గుల పోటీల్లో పాఠశాల మహిళా పేరెంట్స్ సుమారుగా 30 మంది ముగ్గుల పాల్గొన్నారు. మొదటి బహుమతి విజేత పి. నాగమణి, రెండవ బహుమతి విజేత బి.జ్యోతి, మూడో బహుమతి విజేత వై.సుప్రజా, కన్సోలేషన్ బహుమతుల విజేతలు సిహెచ్ శ్రావణి, సిహెచ్ పార్వతి, శ్రీ కావ్య, రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథివిశిష్ట అతిధి మాట్లాడుతూ అపెక్స్‌లో ఒక చిన్న గ్రామాన్ని చూస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులతో నిండిన సాంప్రదాయ సాంస్కృతిక విధానాన్ని చూసామని, భోగి మంటలను వెలిగించి సంక్రాంతి సంబ రాలు ఆరంభించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కే. శివకోటి రెడ్డి పర్యవేక్షించారు. ఈ సంక్రాంతి సంబరాలు కే.జ్యోతి మేడం, అపెక్స్ పాఠశాల ప్రిన్సిపాల్‌లు ఇన్చార్జులు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సోషల్ మీడియా అడ్మిన్ విద్యార్థిని, విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

# వైసీపీకి ఏలూరి గుడ్ బై?

ఒంగోలు, మేజర్‌న్యూస్: టికెట్లు నిరాకరించడంతో వైసీపీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు సహా కీలక నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో త్వరలో ఆ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. పారిశ్రామిక వేత్త, ప్రకాశం జిల్లాకు చెందిన డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి వైసీపీని వీడుతున్నట్టు జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా వైసీపీ అధినాయకత్వం పట్ల అసంతృప్తిగా ఉన్న ఏలూరి.. సంక్రాంతి తరువాత ఆ పార్టీకి రాజీనామా చేస్తారని ఊహాగానాలు వస్తున్నాయి. ఈ క్రమంలో పలు పార్టీల కీలక నేతలు ఆయనను కలిసి చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.



మరోవైపు రామచంద్రారెడ్డి అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని అనుచరగణం దృవీకరిస్తోంది.. అదే క్రమంలో రాజకీయంగా ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. కాగా విద్యార్థి దశనుంచే రాజకీయాల్లోకి వచ్చిన ఏలూరి.. 2014 లో మార్కాపురం అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తరువాత ఎమ్మెల్సీగాను పోటీ చేసినప్పటికీ తనను విజయం వరించలేదు. 2018 లో వైఎస్ కుటుంబం మీద గౌరవంతో వైఎస్ఆర్సీపీలో చేరారు. అయితే పార్టీ నేతల వ్యవహారశైలి నచ్చకపోవడంతో విసుగుచెందారు. కొంతకాలంగా ఆ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ తరుణంలో వైసీపీని వీడటం చర్చనీయాంశం అయింది.

## జర్నలిస్టులకు డైరీలు అందించిన ఎస్ఐ

పొదిలి,మేజర్‌న్యూస్:2024 నూతన సంవత్సరం పురస్కరించుకొని జర్నలిస్టు మిత్రులకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకట సైదులు



డైరీలు,పెన్నులను అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు, జర్నలిస్టులు కుటుంబ సభ్యులుగా కలిసి పనిచేద్దామన్నారు.



మండలంలో జర్నలిస్టుల దృష్టికి వచ్చిన సమస్యలను తమదృష్టికి తీసుకరావాలని కోరారు.స్నేహపూరిత వాఆవరణంలో అందరూ కలిసికట్టుగా పనిచేద్దామన్నారు.అనంతరం వన్ టీవి జిల్లా స్టాపర్‌గా నియమితులైన పట్నం శ్రీనివాసులను ఎస్ఐ వెంకట సైదులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో జర్నలిస్టులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పేస్‌లో ఆరోగ్య సమస్యలపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాలలో లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య బృందం చేత ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ న్యూరోసర్జీస్ వైద్యులు డా.రవీంద్రబాబు అబ్బూరి, జనరల్ మెడిసన్ డా.బి.అనుశ్రీ, సైక్రియాట్రిస్ట్ డా.సబలు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ విద్యార్థులు టూ వీలర్స్ వాహనాలను వాడుతున్నారు. ఏదైనా ఇన్సిడెంట్స్ జరిగినప్పుడు జరిగే బ్రెయిన్, స్పైయినల్ కార్డ్, ట్రామా ఇంజూరీస్ వాటి వలన తలెత్తే ఆరోగ్య సమస్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్, స్టూడెంట్ అఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, ఏఓ రమణబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల హెల్త్ వాచ్ కమిటీ కోఆర్డినేటర్ డా.బ్రహ్మం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

# బ్రిటిష్ పాలన కంటే దారుణమైన పాలన చూస్తున్నాం

## జిల్లా ప్రజాపరిషత్ మాజీ అధ్యక్షులు ఈదర హరిబాబు





ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రిటిష్ పాలన కంటే దారుణమైన పాలన చూస్తున్నామని జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఈదర హరిబాబు అన్నారు. ప్రకాశం జిల్లా కాకతీయ సేవా సమాఖ్య కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఈదర ప్రసంగించారు. ఇప్పుడుకొనసాగుతున్న ప్రభుత్వాన్ని సాగనంపకపోతే ఈ రాష్ట్రం అధోగతి పాలవుతుందని కావున ప్రతి ఒక్కరూ ఎమర్జెన్సీ డిక్లేర్ చేసినట్లుగా నడుం బిగించి ఈ పాలనకు చరమగీతం పడాలని వైసిపి అనే పేరు లేకుండా ఈ రాష్ట్రం నుంచి పారద్రోలాలని జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఈదర హరిబాబు చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని ఏ స్థాయిలో దుర్వినియోగం చేయాలో చేసి చూపించారని కావున అందరూ ఉన్న ఈ తక్కువకాలంలో శక్తి వంచన లేకుండా కృషి చేసి సాగనంపాలని కోరారు..ప్రకాశం జిల్లా కాకతీయ సేవా సమాఖ్య కుల సంఘం కాదని సమాజాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ఇది సేవా సంస్థని ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.

సభాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటరావు అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. స్థానిక నోవాసిస్ హెూటల్లో జరిగింది. బెజవాడ వెంకటరావు మాట్లాడుతూ ఈ సమాఖ్య పేదవారి అభ్యున్నతి కోసమే పనిచేస్తుందని ప్రత్యేకంగా పేద పిల్లల చదువుకు స్కాలర్షిప్ ద్వారా ఉపయోగ పడుతున్నామని, అలాగే మన పెద్దలు స్థాపించిన కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా ఆరు ఏడు తరగతుల పిల్లలకు గత రెండు సంవత్సరాలలో 11 వరకు వసతి గృహాలు ప్రారంభించామని ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా కొన్నిచోట్ల కొత్త వసతి గృహాలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మన జిల్లాలో కూడా హాస్టల్స్ పెట్టాలనిచెప్పారు . మన సామాజిక వర్గంలో సమాజానికి అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేసిన పెద్దలను ప్రస్తుత జనరేషన్ కి తెలియజేయాలని ఉద్దేశంతోనే 2008 నుంచి ఈ క్యాలెండర్ ప్రచురిస్తున్నామని, మనల్ని చూసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలు ఇలాగే క్యాలెండర్లు వేస్తున్నాయని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రానైట్ పరిశ్రమల సమాఖ్య అధ్యక్షులు ఎర్రమనేని కోటేశ్వరరావు, రాష్ట్ర కమ్మ సమాఖ్య ఉపాధ్యక్షులు మురకొండ బోసు బాబు, కార్యదర్శి వెలగా కోటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి తమ్మినేని రమేష్ బాబు, రాయగడ జిల్లా అధ్యక్షులు పర్వతనేని పట్టాభిరామ్, మార్కాపూర్ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, అద్దంకి అధ్యక్షులు వీరవల్లి రుద్రయ్య, సింగరాయకొండ ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వరరావు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ తదితరులు ప్రసంగించారు . సంఘ సభ్యులు , మండవ శేషగిరిరావు, ముప్పవరపు వెంకట్రావు, చిన్నం అయ్యవారు, కంచర్ల సుబ్బారావు , రామయ్య చౌదరి నిడమానూరు హనుమంతరావు తదితరులు పపాల్గొన్నారు.

## జిఓ దగ్ధం చేసిన అంగన్వాడీలు





దర్శి, మేజర్‌న్యూస్: ఎస్మా చట్టం అంగన్వాడీల సమ్మెపై ప్రయోగించడని వ్యతిరేకిస్తూ దర్శిలో ప్రదర్శన నిర్వహించి, గడియార స్థంభం సెంటర్‌లో ఎస్మా జి.ఓ కాపీని దగ్ధం చేశారు. అంగన్ వాడీల సమ్మె అచ్చమాంబ, బాలమ్మ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం జీవో నెంబరు 2 తెచ్చి అంగన్ వాడీ సమ్మెని నిషేధం విదించడం ద్వారా నిర్భంధం చేస్తుందని ప్రజలంతా అంగన్ వాడీలకు మద్దత్తుగా అండగా నిలబడాలని సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. ఎస్మా చట్టం గౌరవ వేతనంతో పని చేస్తున్న అంగన్ వాడీలకు అత్యావసర చట్టం ఎలా వర్తింస్తుందని బాలింతలకు, పిల్లలకు, గర్భినీలకు పౌష్టి ఆహారం ఇవ్వకపోవడానికి అంగన్ వాడీలు కారణం కాదని ముఖ్యమంత్రి కారణం అని, 26 రోజుల నుంచి సమ్మె చేస్తున్న పరిష్కరించక పోవడం వలనే సమస్య వచ్చిందని, బాధ్యత కూడా ప్రభుత్వమే వహించాలని అన్నారు. దరిశి పట్టణంలో ప్రదర్శన నిర్వహించి గడియారం స్థంభం సెంటరులో ఎస్మా జీవో ప్రతులను నాయకులు తిరపతమ్మ, సుజాతా , జయమణి, జయమ్మ, నాగమణి, విశ్వవాణి, వెంకటరమణ, మల్లేశ్వరి, రైతు, సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఉప్పు నారాయణ, దగ్ధం చేశారు.

## భక్తిశ్రద్ధలతో పట్టాభిరామస్వామి ఆలయ ప్రతిష్ట

### – ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సామంతపూడి కుటుంబ సభ్యులు

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక విరాట్ నగర్‌లో నిర్మించిన శ్రీ సీతా సమేత పట్టాభిరామస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో సామంతపూడి కుటుంబ సభ్యులు సామంతపూడి నాగేశ్వరరావు,లలితకుమారి,సామంతపూడి మణికంఠ, దుర్గాభవాణి, వెంకట నాగవర్ధన్‌లు పాల్గొన్నారు.పట్టాభిరామస్వామి ఆలయ



నిర్మణానికిరూ.2 లక్షలు,ద్వజస్థంభం ఏర్పాటుకు రూ.4 లక్షల విరాళం అందించిన సామంతపూడి కుటుంబ సభ్యులను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా సామంతపూడి మాట్లాడుతూ పట్టాభిరామస్వామి ఆలయం ఇంత త్వరగా కట్టడం ఎంతో అభినందనీయం.భవిష్యత్తులో రాములవారి కళ్యాణం చేద్దాం,దానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిస్తున్నాను.ఆయా కార్యక్రమాల్లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామలమల్లికార్జున్,యద్దనపూడి వీరబ్రహ్మం, ఈదుమూడి కోటయ్య,స్టూడియో బ్రహ్మం,లక్ష్మినారాయణ,కళ్యాణ్,రాచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూకసాని కుమారుడు శ్రీహర్ష నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్: టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ కుమారుడు



నూకసాని శ్రీహర్ష,యోగశ్రీ నిశ్చితార్ధ వేడుకలు శనివారం విజయవాడలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకల్లో పొదిలి మండలానికి చెందిన మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,రాష్ట్ర బిసి సంఘం నాయకులు బత్తుల వెంకటేష్‌యాదవ్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావుకొండాయపాలెం సర్పంచ్ సనన్నెబోయిన సుబ్బారావు,ముని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పు నీటి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రకటించిన మాట ఏమైంది మంత్రివర్యా?

- రూ 2.500 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే బ్యారేజ్ నిర్మాణము ఎక్కడ ముఖ్యమంత్రి వర్యా?
- 2022లో మీరిచ్చిన మాట నీటి మూట లేనా!

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణానది పరీవాహక లంక గ్రామాల వాణిజ్య పంటల సాగు రైతులకు చెందిన మెట్ట భూములకు ఉప్పునీటి సమస్య పరిష్కారానికి ఓలేరు పల్లిపాలెం వద్ద కృష్ణా నదిపై రూ 2,500 కోట్ల నిర్మిస్తానన్న బ్యారేజీ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయి మంత్రివర్యా?అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రశ్నించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 డిసెంబర్ 22న వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం ఎడ్లపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గానికి ప్రకటించిన వరాలు అమలు ఎక్కడ మంత్రివర్య అంటూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున గారిని ఆయన అన్నారు. వేలాది కోట్ల రూపాయల విలువ గల వాణిజ్య పంటల రక్షణకు రూ 2.500 కోట్ల అంచనా వ్యయంతో ఓలేరు-పల్లెపాలెం సమీపాన పాత గుంటూరు -కృష్ణ జిల్లా లను కలుపుతూ కృష్ణానది పైన మంజూరు చేసిన బ్యారేజీ నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారని ఆయన అన్నారు. కృష్ణా నదిపై బ్యారేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఏప్రిల్ నెలలో టెండర్లు ఖరారు చేసి పనులు మొదలు పెడతామంటూ రెండు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ఆచరణలో ఎంతవరకు తెచ్చారు మంత్రివర్య అని రాష్ట్ర మంత్రి డాక్టర్ నాగార్జునను ఆయన ప్రశ్నించారు?. జంపని పంచదార ఫ్యాక్టరీ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తానని



ముఖ్యమంత్రి ప్రకటించారు. సమస్యలను ఎంతవరకు పరిష్కరించారో మంత్రివర్యులే చెప్పాలి. వేమూరు నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి రూ 17.60 కోట్లతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా రోడ్లు నిర్మాణమునకు నిధులు మంజూరు చేసి రోడ్లు నిర్మాణం చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. నియోజకవర్గం లో ఏ ఏ గ్రామాలలో రోడ్లు నిర్మాణం చేశారో,ఎంత నిధులు వచ్చాయో, మంత్రి నాగార్జున గారు చెప్పగలరా! ప్రస్తుతం వేమూరు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉన్న మంత్రి నాగార్జున వేమూరు నియోజకవర్గం వదిలి సంతనూతలపాడు వెళ్లిపోవడంతో, ముఖ్యమంత్రి ప్రకటించిన వరాలు అన్ని అడియాసలేనా! ముఖ్యమంత్రి ప్రకటన దరిమిలా సదరు హామీలు అమలుకు రెండు సంవత్సరాలుగా నాగార్జున ఏమి కృషి చేసినట్లు? ఏమి సాధించారు.? గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నక్కా ఆనం దబాబు కృషి ఫలితంగా లంక గ్రామాలలో ని రైతులకు మంచి నీటి సమస్య పరిష్కారానికి ఆనాడు రూ 50 కోట్ల రూపాయలతో పోతార్లంక ఎత్తిపోతల పథకాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు చేత మంజూరు చేయించి, నిర్మాణ పనులను పూర్తి చేయించి సదరు సమస్య పరి ష్కారానికి ఆనంద బాబు కృషి చేశారన్నారు. ప్రతిరోజు సముద్రపు పోటు వచ్చి సముద్రపు ఉప్పు జలాలు గతంలో పెను మూడి వరకు వచ్చేవి అవి రాను రాను 10 సంవత్సరాలుగా సముద్రపు పోటు కారణంగా ఓలేరు కూడా దాటి సుమారు లంక గ్రామాల్లోని భూగర్భ జలా లు కూడా ఉప్పునీరుగా మారిపోయి,వాణిజ్య పంటలు తీవ్రంగా నష్టపోవుట జరుగుచున్నదని సాయిబాబా తెలిపారు.

## కదిరి వ్యవసాయ విద్యార్థులు విత్తనాలు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు శనివారం విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థుల ర్యాలీని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, సర్పంచ్ ఖాదరబీబుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కార్యాచరణలో భాగంగా జాతీయ సేవాపథకం కింద వారం రోజులపాటు దత్తత తీసుకున్న గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని అందులో భాగంగా మూడవరోజు రైతులకు గ్రామస్థులకు విత్తనాలు పంపిణీచేసి వాడేవిధానం గురించి వివరించి గ్రామస్థులు విద్యార్థులకు సహకరించి సేవా కార్యక్రమాలు సద్వినియోగ



పరచుకోవాలని అన్నారు. అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలో అడ్వైజర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామస్థులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, సర్పంచ్ బుజ్జి, అడ్వైజర్ జనార్ధన్, హరీష్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## పేద ప్రజలకు బాసటగా శ్రీహరిరావు

టంగుటూరు, మేజర్‌న్యూష్: మండలంలోని వెస్ట్ పోతుల చెంచయ్య కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలకు మండల వైకాపా మాజీ అధ్యక్షుడు సూదన గుంట శ్రీహరి రావు బాసటగా నిలిచారు. పోతల చెంచయ్య కాలనీలో రోడ్లకు ఇరువైపులా, ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో చిల్ల చెట్లు విపరీతంగా పెరిగి అడవి పందులు, విష సర్పములు తిరుగుతుండటంతో నిత్యం ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ మండల వైకాపా మాజీ అధ్యక్షులు సూదనగుంట శ్రీహరి రావుకు తెలిపారు. వెంటనే శ్రీహరి రావు స్పందించి తన సొంత నిధులతో జెసిబిని పెట్టి చిల్లకంపను పూర్తిగా తొలగించి పోతల చెంచయ్య కాలనీ వాసులకు భయాన్ని తొలగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శ్రీహరి రావుకు, పనులను పర్యవేక్షించి విజయవంతం చేసిన మురళీకృష్ణకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్పీటీసీ క్యాంపు కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్రా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో జిల్లాపరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మంజూరు చేసిన నిధులు అయిదు లక్షలు అదేవిధంగా జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ స్వంత నిధులు ఏడున్నర లక్షలు సంయుక్తంగా పన్నెండున్నర లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జడ్పీటిసి క్యాంపు కార్యాలయంను శనివారం కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా పూజలుచేసి శిలాఫలకం ఆవిష్కరించి అనంతరం కార్యాలయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నివసతులతో నిర్మించిన క్యాంపు కార్యాలయ నిర్మాణం బాగున్నట్లు జడ్పీటిసి క్యాంపు కార్యాలయం నిర్మించడం అభినందనీయమని ప్రజలకు మరిన్ని సేవలు అందించి మంచిపేరు తీసుకురావాలని రానున్న ఎన్నికల్లో మండలంలో భారీమెజారిటీ సాధించాలని



జడ్పీటిసికి, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈసందర్భంగా జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ ఎమ్మెల్యే బుర్రాను ప్రజా ప్రతినిధులను, నాయకులను సత్కరించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా, జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, యంపిడిఓ రామచంద్రరావు, ప్రజాప్రతిని ధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ రా కదలిరా విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం కనిగిరి పట్టణానికి సమీపంలో వెలుగొండ సాధన గ్రౌండ్ నందు తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న రా కదలిరా బహిరంగసభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), నాయకులు అన్నారు. శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ సైకో ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు రాష్ట్రప్రజలకు సుపరిపాలన అందించడానికి తలపెట్టిన ఎన్నికల సమరశంఖారావం రాకదలిరా బహిరంగసభకు రాష్ట్రచరిత్రలో కనిగిరి పేరు మారుమ్రోగే విధంగా చరిత్ర సృష్టించిన లక్షలాది మంది పాల్గొన్న బహిరంగసభకు మండలంలోని



తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు.ఈసమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు యన్. సి మాలకొండయ్య, గోదాసు జయరాములు, పాలకొల్లు వెంకటరెడ్డి, కె.వెంకటకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర పోటీలు

కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన సాంప్రదాయ క్రీడల్లో ఖో ఖో క్రీడా ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలు శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపయోగ పడతాయని అన్నారు .విద్యతోపాటు మహిళలు క్రీడల్లో కూడా ఘనత సాధించడం గర్వకారణం అన్నారు. జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తునాయని అన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ యువతలోని క్రీడా ప్రతిభను చాటేందుకు సీఎం జగన్మోహన్



రెడ్డి ఆడుడాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, ఎంపీడీవో మల్లికార్జునరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్స్ దేవకీ సత్యవతి, తమ్మనేని సుజాత, దేవరాజు కోఆప్షన్ సభ్యులు అబ్రహం లింకన్, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, వైసీపీ నాయకులు దాసరి మురళి కృష్ణ, ఖాజా అరుణోధర్, మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు, ఖో ఖో టీం కోచ్ భవనం కాశీ విశ్వనాథ్ రెడ్డి, పాశం సుశీల, శ్రీదేవి, సావిత్రి, నారాయణ, సచివాలయం సిబ్బంది, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీలపై ఎస్మా ప్రయోగం చట్ట విరుద్ధం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర అంగన్వాడి సమస్యల మీద 26వ రోజు రాష్ట్ర జిల్లా కేంద్రాల్లో 24 గంటల రిలే నిరాహార దీక్షలకు కూర్చున్న క్రమంలో ప్రాజెక్టు పరిధిలో కూడా మద్దతుగా శనివారం వెలిగండ్ల అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం నందు కూర్చోవడం జరిగినది. ఈ రిలే నిరాహార దీక్షలకు వెలిగండ్ల అంగన్వాడీ ప్రాజెక్ట్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదవ తారీకు విధుల్లోకి హాజరు కాకపోతే మీ అంతు చూస్తాం, ఉద్యోగాల నుంచి తీసేస్తాంఅని బెదిరించటం చేశారని దానికి అంగన్వాడీలు భయపడలేదని, ఇప్పుడు కొత్త ప్రయోగంతో ఎస్మా చట్టం ఆరు నెలలపాటు ప్రవేశపెడుతున్నామని బెదిరించటం తాటాకు చప్పులకు ఎవరు భయపడరని ప్రభుత్వం దిగేచ్చేంత వరకు అంగన్వాడి సమ్మె కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య పాల్గొని మాట్లాడు



తూ ప్రభుత్వాలు తూతూ మంత్రంగా భయపెట్టి విధుల్లోకి చేర్చుకోవటానికి ప్రయత్నం చేస్తుందని ఇలాంటి తూతూ మంత్రాలకు అంగన్వాడీలు భయపడరని ఇప్పటికే 26 రోజులు గడిచిందని, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీల సమ్మె, సర్వ శిక్ష అభియాన్ తదితర వారు సమ్మె చేస్తున్న ప్రభుత్వం దిగి రాలేదని, ఇలాంటి మొండి పట్టుదల విడనాడి వారిని ఆదుకోవాలని వారన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలో సోము వెంకట శ్రీలక్ష్మి, రెడ్డమ్మ తిరుపతమ్మ, గొర్రె ముచ్చు సలోమి, రాయల రమాదేవి, శెట్టి సునీత, గ్యారా ఈశ్వరమ్మ, గోపవరపూ రమాదేవి, అక్కి మల్లేశ్వరి, వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# గ్రామీణ రక్షిత సమగ్ర పథకాల్లో ఉద్యోగులకు అండగా ఉంటాం



**-అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చేందుకు కృషి చేస్తాం**
**-ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి**
**-ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రామీణ రక్షిత సమగ్ర పథకాలలో వివిధ స్కీములలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అవుట్సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చే ప్రక్రియను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లి భరోసా కల్పించడానికి కృషి చేస్తానని ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం సలహాదారులు యన్. చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఆర్డబ్ల్యూఎస్ విభాగాల్లో సిపిడబ్ల్యూ స్కీముల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల రాష్ట్ర సమావేశం యూనియన్ గౌరవ అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల మంది ఉద్యోగులకు భరోసా కల్పించి, చిన్న స్థాయి ఉద్యోగులను ఆదుకున్నటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సలహాదారులు ఎం. చంద్రశేఖర్ రెడ్డి నేడు గ్రామీణ రక్షిత పథకాల వర్కర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్పష్టం చేశారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవటం దారుణమని, ప్రభుత్వం వెంటనే వీరిని ఆప్కాస్‌లో చేర్చాలని సభాధ్యక్షులు వినుకొండ రాజారావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మరో ముఖ్య అతిథి డాక్టర్ గోసిపాతల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద వర్గాల అంటరానితనం పోగొట్టడానికి అంబేద్కర్ పుట్టాడని, అలాగే పేదవారి పేదరికం పోగొట్టడానికి జగన్మోహన్ రెడ్డి పుట్టాడని, ఇంతవరకు పేదల సంక్షేమాన్ని గుర్తుతెరిగి సరాసరి దళారీ వ్యవస్థ లేకుండా పేదలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సమాజం రుణపడిందని శ్రీనివాస రావు అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, గోపాల్, మల్లికార్జున్, కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వ్యవస్థ నుండి మాకు భరోసా కల్పించాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, ఉపాధ్యక్షులు బోయిన శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్ హేమలత, ఉపాధ్యక్షురాలు కె. పద్మ, సలహాదారులు యన్ .కె .వి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ వివి సురేంద్ర, ఆవుల కళ్యాణి,రాష్ట్రంలోని అన్ని జిల్లాల నలుమూలల నుండి రెండు వేల మంది కార్మికులు మంది పాల్గొన్నారు.

# ఉప్పలపాడులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అన్నిశాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు వివరించడానికి చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను డిజిటల్ వ్యాన్ ద్వారా ప్రదర్శించగా నాయకులు పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ గ్రామస్థులు వీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ పంపిణీ, అయుష్మాన్ భారత్ ఇతర కేంద్రప్రభుత్వ పథకాలను వివరించి డిజిటల్ వ్యాన్ ద్వారా రైతులకు డ్రోన్ పరికరం, ఇతర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శించి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్థులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఉజ్వల పథకం కింద మంజూరు అయిన గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు ప్రజాప్రతినిధులు అధికారులు భారత్ గ్యాస్ ప్రతినిధులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి సుందర రామయ్య, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సర్పంచ్ ప్రవీణ్, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి భారత్ గ్యాస్ ప్రతినిధి హరి, సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైభవంగా నూకసాని కుమారుడు శ్రీహర్ష 'నిశ్చయ తాంబూల' వేడుక





**నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జులు, ముఖ్య నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ సుధామాధురి ల కుమారుడు నూకసాని శ్రీహర్ష, యోగశ్రీ ఎంగేజ్మెంట్ కార్యక్రమం విజయవాడలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మథరావు దంపతులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి నియోజవర్గ ఇన్చార్జులు - ఒంగోలు నియోజవర్గ తెదేపా ఇన్చార్జ్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, అద్దంకి తెదేపా శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, మార్కాపురం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ముత్తముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ మద్దులూరి మాలకొండయ్య, ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు కోటపాటి జనార్ధన్, శ్రీ హర్షి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, గుమ్మా గంగరాజు, కర్ణం శ్రీనివాసులు, బత్తుల వెంకటేశ్వర్లు, గెట్టిబోయిన సుబ్బయ్య, ఏ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మెహతాబ్ మృతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన కీర్తి శేషులు హైకోర్ట్ లాయర్ ఖాజా మైనుద్దీన్ భార్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్. మెహెతాబ్ (53 సం) డిసెంబర్ ఆరో తారీకు 2024 హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం 7-30 గం.లకు తుది శ్వాస వదిలారు. ఈమె కొంత కాలం గా అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగిందని ఆమె బంధువులు ఫోన్ ద్వారా తెలిపారు. రేపు హైదరాబాద్‌లోనే ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుమారుడు సూరజ్ ఫోన్లో తెలిపారు.

# దర్శిలో సంక్రాంతి సంబరాలు.. ఫుల్ జోష్‌లో దర్శి ప్రజానీకం

కురిచేడు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటుతున్నాయి. జనసేన పార్టీ నాయకుడు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో దర్శి లో ఎన్నడు జరగని విధంగా సంకురాత్రి సంబరాలకు ఎద్దుల బండ్ల బల ప్రదర్శన జరుగుతుంది. తెలుగుతమ్ముళ్లు జనసేన కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమాన్ని అందంగా ఆహ్లాదకరంగా ప్రజలకు అందిస్తున్నారు. శనివారం నాటికి 38 జతల ఎద్దులు బరిలో దిగటానికి నమోదు జరిగింది. ఇంకా కొన్ని జతలు ఎడ్లు రావాల్సింది.

జాతీయస్థాయిలో మేఘ బంపర్ ఆఫర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం దరిశి చరిత్రలో నిలిచేలా గరికపాటి వెంకట్ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాడు. వచ్చినటువంటి వ్యక్తులకి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం, బల ప్రదర్శనలో ఎద్దుల తరుపున వచ్చినవారికి అన్ని రకాల సౌకర్యాలను అందించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలు వేడి దర్శిని తాకిందని పలువు రాజకీయ విశ్లేషకులు అభిప్రా యాన్ని వ్యక్తం చేస్తున్నారు. గరికపాటి వెంకట్ అధునాతన పద్ధతులతో సాంకేతిక నైపుణ్యంతో ప్రజల చెంతకు తక్కువ సమయంలో చేరుకోవటం విశేషం.

గతంలో ఏ రాజకీయ నాయకుడు ఇలాంటి ఆలోచనలు ప్రజల ముందు ఉడతలేదని ఆ రాజకీయ నాయకులతో పోల్చుకుంటే గరికపాటి వెంకట్ శైలి భిన్నంగా ఉందని, అభివృద్ధికి అవసరమైన వనరులు ఈయన ఏర్పాటు చేయటం అవి ప్రతి బడుగు బలహీన వర్గాల తో పాటు నిరుద్యోగులను, మధ్యతరగతి వ్యక్తులను, ఆకట్టుకుంటున్నాయి. అలాగే రైతుల అన్నలలో కూడా ఒక కొత్త జోష్ ను నింపే విధంగా ఈ నూతన సంవత్సరం నుంచే ప్రారంభించటం అందులో భాగంగానే రైతుల కోసం సనాతన కాలం నుండి వస్తున్న సాంప్రదాయ బద్ధమైనటువంటి ఎద్దుల బలప్రదర్శన పందాలు కనివిని ఎరగని రీతిలో జాతీయస్థాయిలో దర్శిలో నిర్వహించడం, రాష్ట్రస్థాయిలో ప్రో కబడ్డీ పోటీలను నిర్వహించటం జరిగింది. ఆయన ఉద్దేశం ఏదో ఈపాటికి రైతన్నలకు అర్థమవుతుంది. ఖచ్చితంగా సాగు జలాల కోసం రిజర్వాయర్లను ఐదు మండలాల్లో ఏర్పాటు చేయటానికి తగిన ప్రణాళికలను అటు గవర్నమెంట్ నుండి ఇటు ఎన్నారైల నుండి నిధులు సేకరించి ఏర్పాటు చేసే దిశలో అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా పదేపదే ఆయన చెప్పే ఉపన్యాసంలలో ఉచ్చరిచ్చటం ప్రజలు గమనిస్తున్నాం. ఏదో తెలియని నూతన ఉత్సాహంతో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారు. ఆయన చెప్పే విషయాల్లో, చేసే కార్యక్రమాలను బట్టి దర్శి నియోజకవర్గం ప్రజలు ఇప్పటికే ఆయనపై ఒక రకమైన అభిమానాన్ని, నమ్మకాలును పెంచుకుంటున్నారటంలో సందేహం లేదని ప్రజా సంఘాలు అంటున్నాయి.

జనసేన పార్టీలో చేరినాటు నుండి జనసేన పార్టీలో చేరిన నాటి నుండి ఇప్పటికీ అలుపెరగకుండా దర్శిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించి క్రైస్తవ సోదరుల హృదయాలను టచ్ చేశాడు. ఈ వేడుకల్లో 100 అడుగుల స్టార్ని మూడుపెన్నోడు చేయని రీతిగా సెమి క్రిస్టమస్ వేడుకలను, పాస్టర్లతో పాటుగా వితంతువులకు సైతం బట్టలు పంపిణీ చేయడం, ఒంటి కార్యక్రమాలు నిర్వహించటం, ప్రో కబడ్డీ ఎద్దుల పందాలు వంటివి నిర్వహించడం చూసి ప్రజలు గరికపాటి వెంకట్ మాటల మనిషి కాదని పక్కా ప్రణాళిక సిద్ధం సిద్ధం చేసి నియోజకవర్గం అన్ని మండలాల్లో అమలుపరిచే వ్యక్తిని ఇప్పటికే నిర్ధారణకు వచ్చారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరిన్ని ప్రణాళికలు అమలుపరుస్తారో ఐదు మండలాల్లో తన మార్కు ఈవిధంగా వేయబోతున్నాడు, అభివృద్ధిలో దర్శిని ఏ స్థాయిలో ఉంచబోతున్నాడు అని ఇప్పటికే అటు ప్రజల్లో ఇటు రాజకీయ నాయకుల్లో చర్చలు జరుగుతున్నాయి.

# ఈ ఫుడ్ తింటే ఎముకలకు డేంజర్



మీ శరీరంలో ఎముకలు స్ట్రాంగ్‌గా ఉండాల ంటే కొన్ని పోషకాహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు సలహాలు, సూచనలు ఇస్తుం టారు. అయితే వారు సూచించేవి సహజంగా ఎముకలు బలంగా ఉండడం కోసమే ఎక్కువగా సూచిస్తుంటారు. ఎందుకంటే మనం సమస్య ఎదురైనప్పుడు మాత్రమే డాక్టర్లను సంప్రదిస్తాం కాబట్టి వారు ఆ సలహాలు ఇస్తుంటారు. అయితే కొన్ని ఆహార పదార్థాలు తినడం వల్ల ఎముకలు గుల్లబారి ధృడత్వం కోల్పోతాయి. అయితే తిన్న వెంటనే వాటి ప్రభావం చూపవు. కాలక్రమేణ దీర్ఘకాలంలో ఎముకలు పెలుసుగా మారుతాయి. ఎముకల్లో కాల్షియం లెవెల్స్‌ను తగ్గించి ఎముకల సాంద్రతను తగ్గించే ఆహార పదార్థాలను తెలుసుకుని ముందు జాగ్రత్తలు తీసుకుంటారనే ఉద్దేశ్యంతో సూచిస్తున్నాం.. ఎముకలకు నష్టం కలిగించే ఆహార పదార్థాలు ఇలా... ఎక్కువ మోతాదులో చక్కెర పదార్థాలు తీసుకోవడం వల్ల కాల్షియం స్థాయి తగ్గి ఎముకల సాంద్రత తగ్గుతుంది. కెఫిన్ ఎక్కువగా ఉండే ద్రవ పదార్థాలను కూడా అధికంగా తీసుకోకూడదు. వీటిని అధికంగా ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలు బలహీనమవుతాయి. ఉప్పు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే మూత్ర పిండాల ద్వారా బయటకు అధిక కాల్షియాన్ని బయటకు పంపించేస్తాయి.

సో.. ఉప్పు అధికంగా ఉండే ఫిజ్జా, రోల్స్, సాండ్విచ్ లను తినడం తగ్గించాలి. బీన్స్‌ను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కాల్షియం స్థాయిలు తగ్గుతాయి.ఈ ఆహార పదార్థాలను ముందు నుంచి తగ్గించుకుంటూ.. జాగ్రత్తలు పాటిస్తే ఎముకలు పటిష్టంగా ఉంటాయి. ఎముకలు పటుత్వం కోల్పోయిన తరువాత జాగ్రత్తలు తీసుకునే కంటే వీటిని కంట్రోల్ చేసుకుని జీవితాన్ని హాయిగా ఎంజాయ్‌చే.